teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 237 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 28 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పిల్లల తల్లిదండ్రులకు తెలంగాణ పోలీస్ హెచ్చరిక

### సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర ట్వీట్

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): పిల్లలు ఏడుస్తున్నారనో మారాం చేస్తున్నారో ఇంట్లోని పెద్దలు సెల్‌ఫోన్‌లు, బైకులు ఇచ్చి వారిని కూల్ చేసే ప్రయత్నం చేస్తుంటారు. ఈ క్రమంలోనే సెల్‌ఫోన్లు తీసుకున్న పిల్లలు పిచ్చి పిచ్చి యాప్స్ డౌన్‌లోడ్ చేసి అకౌంట్ ఖాళీ చేయడం, బైకు తీసుకున్న పిల్లలు రోడ్లపై ప్రమాదాలకు కారణం అవుతుండటం మనం తరచూ చూస్తుంటాం. దీంతో మైనర్లకు వాహనాలు ఇచ్చేవారికి తెలంగాణ పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. పిల్లల సరదా కోసం మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా? మీరు చేసే పని మీతో పాటూ ఇతరుల్ని కూడా ఇబ్బందుల్లోకి నెడుతుంది. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైతే ఆ తల్లిదండ్రులదే

మిగతా 2 లో



## నేడు ప్రారంభంకానున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు నేడు జరగనున్నాయి. ఆయన అంతిమ యాత్ర న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం నుంచి ఉదయం 9:30 గంటలకు నిగంబోధ్ ఘాట్‌లోని శ్మశాన వాటికకు చేరుకుంటుంది. డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఉదయం 11:45 గంటలకు ప్రభుత్వ లాంఛనాలతో

మిగతా 2 లో



## మాజీ ప్రధాని అంత్యక్రియల్లో నివాళులర్పించనున్న బీఆర్ఎస్ నేతలు

### ఈ మేరకు కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): భారత మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరై ఘన నివాళులర్పించనున్నది. ఈ మేరకు ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ ఆదేశాలిచ్చారు. అందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీల బృందం మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరుకానున్నది. ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారు. దాంతో పాటు

మిగతా 2 లో




## నేటి నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

### కొత్త సంవత్సరం నుంచి టీజీబీ పేరుతో సేవలు ప్రారంభం

### అత్యవసరంలో ఈనెల 30, 31న రూ.5వేల వరకు అవకాశం

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థికశాఖ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ)లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) విలీనం చేస్తున్నారు. కొత్త సంవత్సరం నుంచి టీజీబీ పేరుతో సేవలు అందుతాయి. 2006 సంవత్సరం మార్చి 31న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ జిల్లా ప్రధాన కేంద్రంగా ఏపీజీవీబీని ఏర్పాటు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ రెండు రాష్ట్రాలకు ప్రధాన కార్యాలయంగా కొనసాగుతోంది. తెలంగాణలో మొత్తం 493 బ్యాంకు శాఖలున్నాయి. ఏపీజీవీబీ

మిగతా 2 లో

రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఇష్టాను సారంగా వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణకు సర్కార్ చర్యలు ప్రారంభించింది. త్వరలోనే ఫీ రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న ది. అందుకోసం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కూడా తీసుకురావాలని నిర్ణయించింది. ఈ బాధ్యతలను విద్యాకమిషన్ కు అప్పగించింది. దీంతో కమిషన్ అప్పటికే రంగంలోకి దిగి. అందరి అభిప్రాయాలను సేకరిస్తున్నది. స్కూల్ మేనేజ్మెంట్లు, పేరెంట్స్, స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నది.




## ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణకు

# సర్కార్ చర్యలు

### ఫీ రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు, చట్టం తెచ్చే యోచన

- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు
- ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించిన విద్యాకమిషన్
- ప్రాంతాలు, స్కూళ్లవారీగా కేటగిరీలు..
- క్లాసుల వారీగా ఫీజులు పెట్టాలని ఆలోచన

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 11.454 ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు ఉండగా.. వాటిల్లో 34.83 లక్షల మంది విద్యార్థు లు చదువుకుంటున్నారు. అయితే ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసా రంగా వసూలు చేస్తున్నారు. బడ్జెట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ పేర్కొంటూ అందినకాడికి దండుకుంటున్నారు. ప్రస్తుతం

మిగతా 2 లో

## పాత ఎల్ఐసీ బాండ్లు ఉన్నాయా..

### వారసులు, నామినీలకు శుభవార్త

### ఎల్ఐసీలో వదిలేసిన పాలసీల సొమ్ము రూ. 880.93 కోట్లు




దేశంలోని ప్రముఖ బీమా కంపెనీ అయిన లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల పార్లమెంట్ కు నివేదిక సమర్పించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తమ సంస్థలో పాలసీదారులు వదిలేసిన సొమ్ము అక్షరాలా 880.93 కోట్లు ఉందని తెలిపింది. కాబట్టి పాత బాండ్లను ఉపయోగించి వారసులు, నామినీలు తమకు రావాల్సిన సొమ్ము కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్ఐసీకి చెందిన 3.72 లక్షల మంది పాలసీదారులు తమ మెచ్యూరిటీ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోలేదు. ఇటువంటి వాటిలో డెత్ క్లెయిమ్ ల పరిష్కారానికి ఈ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. దీంతో 2019లో 89 కేసులు

మిగతా 2 లో



## రిజర్వేషన్ల స్పష్టత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): 42 శాతం బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వచ్చే ఏడాది

మిగతా 2 లో



## మాజీ ప్రధాని మృతి పట్ల వారం పాటు రాజకీయ కార్యక్రమాల రద్దు

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన

## నూతన సం. పేరుతో దోపిడీకి సైబర్ నేరగాళ్ల ప్లాన్

### ఎక్స్ వేదికగా టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా ప్రజలను హెచ్చరించారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్

మిగతా 2 లో




## తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుపతి బోర్డు గుడ్ న్యూస్

### వారానికి రెండు సార్లు సిఫార్సు లేఖల అనుమతికి నిర్ణయం

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు శుభవార్తను అందించింది. వారానికి రెండు సార్లు

మిగతా 2 లో

## ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో మరో కీలక పరిణామం

### విచారణను కొనసాగించవచ్చు : హైకోర్టు

### కౌంటర్ దాఖలుకు ఏసీబీ, పురపాలక శాఖలకు నోటీసులు



హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఈ నెల 21న

మిగతా 2 లో

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బ్యాగ్ లాగ్ విద్యార్థులకు అప్డేట్

### డిసెంబర్ 31 వరకు ఫీజులు చెల్లించుటకు అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరపు పరీక్షలు రాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. రీ అడ్మిషన్

మిగతా 2 లో

## 2025 సంవత్సరం ప్రభుత్వ సెలవుల జాబితాను రిలీజ్

హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించిన సెలవుల జాబితాను రిలీజ్ చేసింది. జనవరి 14న సంక్రాంతి, మార్చి 30న ఉగాది, ఆగస్టు 27న వినాయకచవితి, అక్టోబర్ 3న దసరా, 20న

# ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణకు సర్కార్ చర్యలు




మొదటి పేజీ తరువాయి
ప్రైవేట్ బడుల్లో ఏడాదికి రూ.20 వేల నుంచి ఏకంగా రూ.5 లక్షల వరకు ఫీజులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంజనీ రింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఫీజులను నిర్ణయించినట్టు గానే ప్రైవేట్ బడుల్లోనూ ఫీజులు నిర్ణయించాలని పేరెంట్స్, స్టూడెంట్ యూనియన ప్రతినిధులు ఎన్నో ఏండ్లుగా ఆందోళన చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కోసం ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా దాన్ని అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ బడుల్లో ఫీజులను నియం త్రించాలని నిర్ణయించింది. విద్యను వ్యాపారంగా కాకుండా, సర్వీస్ విధానంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నది.

**అభిప్రాయాల సేకరణ షురూ..**

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నిర్ధారణ కోసం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలోని టీమచర్యలు ప్రారంభించింది. ప్రైవేట్, కార్పొరేట్. ఇంటర్నేషనల్ స్కూళ్ల మేనేజ్మెంట్ల ప్రతినిధులతో ఇటీవల సమావేశమైంది. మేనేజ్మెంట్ల యూనియ న్లతోనూ భేటీ అయింది. ఆయా స్కూళ్లలో వసతులు ఎలా ఉన్నాయి? ఫీజులు ఎంత వసూలు చేస్తున్నా రు? మంచి టీచర్లు ఉన్నారా? వారికి ఎంత జీతం ఇస్తున్నారు? లాంటి వివరాలను సేకరించింది. దీనికితోడు బడుల్లో ల్యాబ్స్ ఉన్నాయా? స్టూడెంట్ల కు అవసరమైన వసతులు ఉన్నాయా? అనే డేటా తీసుకున్నది. గతంలో విద్యాశాఖ ఇచ్చిన జీవో 1తో పాటు, ఇతర అంశాల అమలుపై ఆరా తీసింది. వివిధ స్కూళ్లకు సంబంధించి పేరెంట్స్, స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా నే కరించింది. ఈ రిపోర్టును వచ్చే నెలలో ప్రభుత్వానికి అందజేయనుంది.

## తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుపతి బోర్డు గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం టీటీడీ నిర్ణయం తీసుకుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించకపోవడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఇటీవల కాలంలో స్వయంగా తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలోనే తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులను చిన్న చూపు చూస్తున్నారని తమకు కూడా విలువ ఇవ్వాలని విమర్శించారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో టీటీడీ సభ్యులతో చర్చించారు. ఈ క్రమంలో మెజారిటీ సభ్యులు తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా గౌరవం ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో టీటీడీ బోర్డు వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయించినట్లు శుక్రవారం ప్రకటించారు. దీంతో ఇకపై ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో వెళ్లే భక్తులకు వారానికి రెండు సార్లు దర్శనం చేసుకునే అవకాశం కల్పించనున్నారు.

## ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో మరో కీలక పరిణామం



మొదటి పేజీ తరువాయి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఆ పిటిషన్పై ఇప్పటికే విచారణ చేపట్టిన ధర్మాసనం కేటీఆర్ను ఈనెల 30 వరకు అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణను కొనసాగిం చవచ్చని హైకోర్టు పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ, పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్లకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే శు క్రవారం కేటీఆర్ క్వాష్ పిటిషన్పై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. కేసులో కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ దాఖలు చేయగా కౌంటర్ దాఖలు చేయాలంటూ కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం సమయం కోరగా న్యాయమూర్తి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. అదేవిధంగా ఈ నెల 31 వరకు కేటీఆర్ను అరెస్ట్ చేయకూడదని పోలీసులను ఆదేశించారు. కాగా, బీఆర్ఎస్ సర్కార్ హయాంలో హైదరాబాద్ వేదికగా జరిగిన ఫార్ములా ఈ-కారు రేస్ నిర్వహణలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ కేసు నమోదు చేసింది. అయితే, కేసులో అప్పటి మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పేరును అధికారులు %ూ%1గా చేర్చారు. ఈ క్రమంలో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టు లో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్పై విచారణ చేపట్టిన ధర్మాసనం డిసెంబర్ 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. ప్రొసీజర్ ప్రకారం నోటీసులు ఇచ్చిన విచారణ చేపట్టాలని సూచించింది.

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బ్యాగ్ లాగ్ విద్యార్థులకు అప్డేట్

మొదటి పేజీ తరువాయి
పొందడానికి, బ్యాగ్ గ్ పరీక్షలు రాయడానికి డిసెంబర్ 31 వరకు ఆన్లైన్లో ఫీజులు చెల్లించవచ్చని తెలిపారు. వచ్చే జనవరి 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు తృతీయ సంవత్సరం విద్యార్థులకు, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని ఆయన చెప్పారు. అలాగే జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ఉంటాయని తెలిపారు. తృతీయ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొ న్నారు. ఈ సదవకాశాన్ని బ్యాక్లాగ్ విద్యార్థులు వినియోగించుకుని తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రంలో గానీ, 98854 94588 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చన్నారు.

## పిల్లల తల్లిదండ్రులకు తెలంగాణ పోలీస్ హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి
బాధ్యత. వారు కూడా జైలుకు వెళ్లక తప్పదు' హెచ్చరికలు చేశారు. ముఖ్యంగా 31st నైట్ సమీపిస్తుండటంతో పోలీసులు నిబంధనలు మరింత కఠినతరం చేశారు. మద్యం సేవించి రోడ్ల మీదకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పాత ఎల్ఐసీ బాండ్లు ఉన్నాయా..


మొదటి పేజీ తరువాయి
ఉండగా, అవి 2023 నాటికి పది కేసులకు తగ్గిపోయాయి. సంవత్సరాల వారీగా అన్ క్లెయిమ్ మెచ్యూరిటీ పాలసీల సొమ్ములు ఇలా ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.6.52 కోట్లు, 2022-23లో రూ.897 కోట్లు, 2023-24లో 880.93 కోట్లు ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. సాధారణంగా మూడు, అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పాలసీ ద్వారా లావాదేవీలు జరగకపోతే దాన్ని అన్ క్లెయిమ్ పాలసీగా భావిస్తారు. పాలసీని కొన్నాళ్లు కట్టి తర్వాత వదిలేయడం, పాలసీ మెచ్యూర్ అయినా డబ్బులు తీసుకోకపోవడం, పెద్దలు మరణిస్తే వారి పాలసీలను వారసులు పట్టించుకోకపోవడం తదితర అంశాలు దీనికి కారణం. ఎల్ఐసీ పాలసీదారులు, వారి వారసులు, నామినీలు సరైన పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే మెచ్యూరిటీ సొమ్ములను పొందే అవకాశం ఉంది. దానికోసం ఈ కింద తెలిపిన సులభ పద్ధతులు పాటిస్తే చాలు.

### పాలసీ చెకింగ్ ఇలా

ముందుగా ఎల్ఐసీఇండియా అధికారిక వెబ్ సైట్ లోకి వెళ్లండి.
హోమ్ పేజీలో కనిపించిన కస్టమర్ సర్వీస్ అనే విభాగంపై క్లిక్ చేయండి.
పాలసీ దారులు క్లెయిమ్ చేయని మొత్తాలు అనే దాన్ని ఎంచుకోండి.
మీ దగ్గర ఉన్న పాత బాండులోని వివరాలు అంటే పేరు, పాలసీ నంబర్, పుట్టిన తేదీలను నమోదు చేయాలి.
అనంతరం మీ పాలసీ వివరాలు ప్రత్యక్షమవుతాయి.

### అప్లయ్ చేసుకోవడం ఇలా

సమీపంలోని ఎల్ఐసీ కార్యాలయం నుంచి క్లెయిమ్ ఫారం పొందవచ్చు. లేకపోతే అధికారిక వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోండి.
పాలసీ డాక్యుమెంట్, ప్రీమియం రశీదులు, పెద్దల మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర వాటిని సిద్ధంగా ఉంచుకోవాలి.
దరఖాస్తు ఫారంలో అన్ని వివరాలు నింపి, దానికి అవసరమైన డాక్యుమెంట్లు జతచేసి, ఎల్ఐసీ కార్యాలయంలో అందజేయాలి.
సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి, నిబంధనల మేరకు మీకు







# రిజర్వేషన్ల స్పష్టత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



మొదటి పేజీ తరువాయి
జనవరి 3 సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా బీసీ సంఘాలతో కలిసి ఇందిరా పార్క్ వద్ద భారీ సభ నిర్వహిస్తాం అని కవిత పేర్కొన్నారు. 40 బీసీ సంఘాలతో సమావేశం అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిందానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాన డిమాండ్గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో పేర్కొంది. బీసీల జనాభా ఎంతో తెలియంది హామీ ఎలా ఇచ్చారు.? జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదు. ఆ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వం. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తాం అని కవిత పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలి. అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఏటా రూ. 20 వేల కోట్లు బీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పింది అని కవిత మండిపడ్డారు.

# 2025 సంవత్సరం ప్రభుత్వ సెలవుల జాబితాను రిలీజ్

మొదటి పేజీ తరువాయి
దీపావళి పండుగల నేపథ్యంలో సెలవులు ప్రకటించారు. కొత్త ఏడాది సందర్భంగా జనవరి 1న ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మొత్తంగా 2025లో 27 సాధారణ, 23 ఐచ్ఛిక సెలవులు ఇస్తున్నట్టు ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొంది.

**2025 జనరల్ హాలీ డేస్ లిస్ట్:**

1. కొత్త సంవత్సరం - జనవరి 1, 2025
2. భోగి - జనవరి 13, 2025
3. సంక్రాంతి - జనవరి 14, 2025
4. రిపబ్లిక్ డే - జనవరి 26, 2025
5. మహా శివరాత్రి - ఫిబ్రవరి 26, 2025
6. హెూలీ - మార్చి 14, 2025
7. ఉగాది - మార్చి 30, 2025
8. ఈద్ ఉల్ ఫితర్ - మార్చి 31, 2025
9. రంజాన్ - ఏప్రిల్ 1, 2025
10. బాబు జగ్జీవన్ రామ్ జయంతి - ఏప్రిల్ 5, 2025
11. శ్రీరామ నవమి - ఏప్రిల్ 6, 2025
12. అంబేద్కర్ జయంతి - ఏప్రిల్ 14, 2025
13. గుడ్ ఫ్రైడే - ఏప్రిల్ 18, 2025
14. బక్రీద్ - జూన్ 7, 2025
15. మొహర్రం - జులై 6, 2025
16. బోనాలు - జులై 21, 2025
17. స్వాతంత్ర్య దినోత్సవం - ఆగస్టు 15, 2025
18. శ్రీ కృష్ణాష్టమి - ఆగస్టు 16, 2025
19. వినాయక చవితి - ఆగస్టు 27, 2025
20. ఈద్ మిలాదు నబీ - సెప్టెంబర్ 5, 2025
21. బతుకమ్మ మొదటి రోజు - సెప్టెంబర్ 21, 2025
22. దసరా/గాంధీ జయంతి - అక్టోబర్ 2, 2025
23. విజయదశమి తర్వాతి రోజు - అక్టోబర్ 3, 2025
24. దీపావళి - అక్టోబర్ 20, 2025
25. కార్తీక పౌర్ణమి/గురునానక్ జయంతి - నవంబర్ 5, 2025
26. క్రిస్మస్ - డిసెంబర్ 25, 2025
27. క్రిస్మస్ తర్వాతి రోజు - డిసెంబర్ 26, 2025

**ఆప్షనల్ హాలీ డేస్ జాబితా:**

1. హజరత్ అలీ పుట్టినరోజు - జనవరి 14
2. కనుమ - జనవరి 15
3. శ్రీ పంచమి - 3 ఫిబ్రవరి, 2025
4. షబ్ ఈ బరత్ - 14 ఫిబ్రవరి, 2025
5. మహవీర్ జయంతి - 10 ఏప్రిల్ 2025
6. అంబేద్కర్ జయంతి - 14 ఏప్రిల్, 2025.

# నేడు ప్రారంభంకానున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర



మొదటి పేజీ తరువాయి
అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఉదయం ఆయన పార్థివ దేహాన్ని ఆయన నివాసం నుంచి కాంగ్రెస్ కార్యాలయానికి తరలించి నివాళులర్పించేందుకు ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అవకాశం కల్పించారు. జనవరి 1 వరకు ఏడు రోజుల పాటు రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఈ సంతాప దినాలలో దేశమంతటా జాతీయ జెండాను అర మాస్టారుకు ఎగురవేస్తున్నారు. విదేశాల్లోని అన్ని భారతీయ మిషన్లు మరియు హైకమిషన్లలో కూడా జాతీయ జెండాను సగం మాస్ట్లో ఎగురవేస్తున్నారు. నేడు, అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మరియు సీపీఎస్యూ లలో సగం రోజుల సెలవు పాటించబడుతుంది. ఇదిలా ఉండగా, మాజీ ప్రధాని మృతి పట్ల కేంద్ర మంత్రివర్గం సంతాపం వ్యక్తం చేసింది, ఆయన మరణంతో దేశం ఒక ప్రముఖ రాజనీతిజ్ఞుడిని, ప్రఖ్యాత ఆర్థికవేత్తను మరియు విశిష్ట నాయకుడిని కోల్పోయిందని పేర్కొంది. డాక్టర్ మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం సంతాప తీర్మానాన్ని కూడా ఆమోదించింది మరియు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించింది. జాతీయ జీవనంపై డాక్టర్ మన్మోహన్ సింగ్ తనదైన ముద్ర వేశారని తీర్మానం పేర్కొంది. డా. మన్మోహన్ సింగ్ 1991 మరియు 1996 మధ్య భారతదేశ ఆర్థిక మంత్రిగా పనిచేశారని, ఆర్థిక సంస్కరణల యొక్క సమగ్ర విధానాన్ని తీసుకురావడంలో ఆయన పాత్ర బాగా గుర్తింపు పొందిందని పేర్కొంది. తీర్మానం అతని విద్యాసంబంధంతో పాటు ప్రభుత్వ మరియు ప్రజా జీవితంలో అతని వృత్తిని కూడా హైలైట్ చేసింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, సీడబ్ల్యూసీ, శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. డాక్టర్ సింగ్ను కోల్పోయినందుకు పార్టీ సంతాపం తెలిపింది, ఆయన జీవితం మరియు కృషి భారతదేశ విధిని లోతుగా రూపొందించాయని పేర్కొంది. తాను ఊహించిన విధంగానే మరింత సుసంపన్నమైన, అఖండ భారతదేశాన్ని నిర్మించే దిశగా మాజీ ప్రధాని విలువలను నిలబెట్టేందుకు నిబద్ధతను తీర్మానం వ్యక్తం చేసింది.

## మాజీ ప్రధాని అంత్యక్రియల్లో నివాళులర్పించనున్న బీఆర్ఎస్ నేతలు

మొదటి పేజీ తరువాయి
తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్ గారితో ఉన్నది. వారి కేబినెట్లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధమున్నది. వారెంతో స్థిత ప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## నేటి నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

మొదటి పేజీ తరువాయి
విలీనం సందర్భంగా ఈనెల 28నుంచి 31వరకు టీజీబీల్లో ఆన్లైన్, మొబైల్, ఇంటర్నెట్, యూపీఐ, ఏటీఎం బ్యాంకింగ్ సేవలు, ఖాతాదారుల సేవాకేంద్రాలు అందుబాటులో ఉండవు. ఈ మేరకు టీజీబీ బ్రాంచిల్లో వినియోగదారుల సమాచారం కోసం ప్రత్యేకంగా నోటీసుబోర్డుపై నోటీస్ను అంటించారు. ఖాతాదారుల సెల్ఫోన్లకు వాట్సప్ మెస్సెజ్ను పంపిస్తున్నారు. అత్యవసరం ఉంటే ఈనెల 30, 31న బ్యాంకులో ఖాతాదారులు రూ.5వేల వరకు మాత్రమే నగదు డ్రా చేసుకునే సౌకర్యముందని పేర్కొంటున్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి ఖాతాదారులకు బ్యాంకుసేవలు యథావిధిగా అందుబాటులోకి వస్తాయని టీజీబీ అధికారులు తెలిపారు.

## మాజీ ప్రధాన మృతి పట్ల వారం పాటు రాజకీయ కార్యక్రమాల రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

## నూతన సం. పేరుతో దోపిడీకి సైబర్ నేరగాళ్ల ప్లాన్

మొదటి పేజీ తరువాయి
చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారని తెలిపారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందని హెచ్చరించారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారని కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉందని అంతా జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ హెచ్చరించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# జిల్లాను పర్యాటకరంగా అభివృద్ధి పరచడమే లక్ష్యం

**– ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్**
**– బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు గ్రామస్థులను పంపించిన కలెక్టర్**
**– కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం సందర్శన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు మరియు ఇక్కడ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన , బెండలంపాడు, తుమ్మలచెరువు మరియు పూబెల్లి లో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో అధికారులకు మరియు ఆయా



గ్రామ సభ్యులకు పర్యాటకరంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు మరియు అవలంబించాల్సిన పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు మరియు వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత మరియు రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం మరియు పూబెల్లి గ్రామ సభ్యులు మరియు సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని ములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా





భాగంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్లు, మంచెలు మరియు క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

**హైదరాబాద్ పర్యటన**

దీనిలో భాగంగా బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి ముగ్గురు, నాయకపోడు కోయఫుడ్ క్రాఫ్ట్ నుండి ఇద్దరు, బె%శీ%డాలంపాడు బాంబు క్లస్టర్ నుండి ఒకరి తో కలిసిన బృందాన్ని అక్టోబర్ నెలలో హైదరాబాద్ తీసుకువెల్లి అక్కడ చౌటుప్పల్ లో వి లివ్ ఇన్ బాంబు నైన్ ను సందర్శించి అక్కడ వెదురుతో చేసిన వివిధ రకాల వస్తువులు,కళాకృతులు, వెదురు ఇల్లు మరియు ఫర్నిచర్ ను పరిశీలించి, వాటిని తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాన్ని మరియు ఉపయోగించే పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ లోని రాయలసీమ రుచులు హొటల్లో తాళి ఆహారం ఎలా ఉంటుందో తెలియజేయడం కొరకు బృందం సభ్యులు తీసుకుని వెళ్లి తాళి ఎన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి, వాటిని ఇటువంటి పాత్రల్లో ఇవ్వడం జరుగుతుంది, దాని యొక్క రేటు, తయారీకి ఉపయోగించే పదార్థాలు మరియు హొటల్కు వచ్చిన వారికి ఇచ్చే ఆతిథ్యం తదితర అంశాలను సభ్యులకు తెలియజేశారు.తదుపరి సభ్యులను ఐ కీయ తీసుకువెల్లి అక్కడ గిరిజనులు చేయగలిగే ఫర్నిచర్, లైటింగ్ లాంప్స్ మరియు చేతి కళావృత్తుల ను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా కొత్తగా ఫర్నిచర్ చెయ్యవచో వాటికి ఎటువంటి ఫినిషింగ్ ఇవ్వవోచు మరియు వాటికీ రేటు ఎలా నిర్ణయించాలి, వస్తువులకు మార్కెటింగ్ ఎలా కల్పించాలి అన్న విషయాల గురించి సభ్యులు తెలుసుకున్నారు.

కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా లోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం పరిశీలనకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భద్రాచలం ఐటిడిఏ టిడిఎం మరియు పెండాలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి 11 మందితో కూడిన సభ్యుల బృందంను తీసుకెళ్లడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులకు అధునాతన వెదురు తో తయారయ్యే కళాకృతుల తయారీ విధానం, వివిధ రకాల వెదురు, వాటిని కట్ చేసే విధానం, కళాకృతుల తయారీ విధానం, ట్రీట్మెంట్, వివిధ రకాల వెదురు ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఫినిషింగ్ మరియు మార్కెటింగ్ విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

## నిర్వీర్యమౌతున్న గ్రామీణ ఉపాధి పథకం

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి అయినా, గ్రామీణ పేదలకు పథకంలో పేర్కొన్న విధంగా పనులు కల్పించడంలో విఫలమైంది. గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాల్సిన ఈ పథకం దినదిన గండం మారింది. 2005 ఆగస్టు 23న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీదపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2 ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు, 2,69,121 గ్రామ పంచాయతీల్లో ఈ పథకం అమల్లో ఉంది. ఆర్భాటంగా ప్రారంభించిన ఈ పథకం నిర్వీర్యమవుతున్నది.దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీ పథకం అమలు ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఉపాధి హామీ పథకం పనులకు ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. వేతనాల పెంపుదల నామమాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే గోవాలో 10.56,% కర్ణాటకలో 10.40% వేతనం పెరగగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 3% మాత్రమే పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో 10.29% పెరుగుదల ఉంది. 2923-24లో సగటు దినసరి వేతనం 261 రూపాయలు. నేడు పెంచిన కూలితో 289 రూపాయలుగా ఉంది. వ్యవసాయ పనులకు 4నుండి 5 వందల రూపాయల దాకా రోజు కూలీ ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి కూలీలు ఎలా దోపిడీకి గురవుతున్నది అర్ధమవుతున్నది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోలిస్తే, ఉపాధి కూలీలకు పెరిగిన వేతనం నామమాత్రమే. ఉపాధి పనులకు లభించే కూలీ, కూలీల కుటుంబ పోషణకు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.2020-21లో రూ. లక్షా 9 వేల కోట్లు కేటాయిస్తే, 2022- 2023లో రూ. 73 వేల కోట్లకు నిధుల కేటాయింపు తగ్గింది. 2024 -25 బడ్జెట్‌లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. 2021లో వేతన కూలీ 255 రూపాయలు ఉంటే, నేడు 305 రూపాయలుగా ఉంది. పెరిగిన వేతనం ప్రకారం తాజా బడ్జెట్‌లో రూ. లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఉపాధి కోల్పోయిన కుటుంబాలు. బడ్జెట్ కేటాయింపులు తగ్గటంతో ఉపాధి పని దినాలు కూడా తగ్గాయి. 2020- 21లో ఉపాధి పథకం కింద పని చేసే కుటుంబాలు 7 కోట్ల 55 లక్షల ఉంటే, 2023లో 4 కోట్ల 68 లక్షలకు తగ్గింది. అంటే 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు ఉపాధి పనులకు దూరమయ్యారు. 2020- 21లో సగటు కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే, నేడు 47 రోజులకు పడిపోయింది. వంద రోజులు పని చేసిన కుటుంబాలు 71,97,090 ఉంటే నేడు 44,97,113 గా ఉన్నాయి.ఉపాధి హామీ పథకం గురించి నియమించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ, వ్యవసాయ కూలీల వేతనాలకు దీటుగా ఉపాధి కూలీల వేతనాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనం ఇవ్వాలని చెప్పింది. వ్యవసాయ కూలీల కనీస వేతనం 375 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఉపాధి పథకం వేతనాల్లో రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసాన్ని పార్లమెంటరీ ప్యానల్ ఆక్షేపించింది. దేశ వ్యాప్తంగా ఉపాధి వేతనాలు ఒకే విధంగా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి వేతనాలు 204 నుండి 318 రూపాయల మధ్య ఉన్నాయని తెలిపింది.తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురికావటమే కాకుండా, ఆ వేతనాన్ని కూడా కూలీలు పొందలేకపోతున్నారు.కూలీలకు ఇవ్వాల్సిన వేల కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు పెడుతున్నాయి. 2023 జనవరి నాటికి కేంద్ర ప్రభుత్వం కూలీలకు 13 వేల కోట్ల రూపాయలు బకాయిపడిందని పార్లమెంటరీ ప్యానల్ తెలియచేసింది. 2024 ఏప్రిల్ నాటికి రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని బకాయిలపై ప్యానల్ ప్రశ్నలు వేసింది. కూలీల వేతనాలు పెంచటానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని గ్రామీణాభివృద్ధి శాఖ (డిఒఆర్‌డి)ని కోరింది.ఏపిలో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వని ఫలితంగా కూలీలకు 2,300 కోట్ల రూపాయల బకాయిలు ఉండగా, తెలంగాణలో రూ. 200 కోట్లు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. స్వరాజ్ అభియాన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలుచేసిన ప్రజాప్రయోజనాల వాజ్యంపై న్యాయస్థానం స్పందిస్తూ ‘తీరుబడిగా వేతనాలు ఇస్తామంటే ఎలా కుదురుతుంది? కరువుసాయం చేయడమంటే ఏదో ముష్టి వేస్తున్నామన్న భావన, ఉండటం మంచి పద్ధతి కాదు’ అని వ్యాఖ్యానించింది.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతికి నిలయంగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల జేబులు నిండుతున్నాయి. కూలీల హాజరులో మోసాలు, కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకుని వడ్డీలకు ఇస్తున్న అధికారులు, కూలీల వేతనం తగ్గించి ఇవ్వటం, పనులు చేయకుండా, చేసినట్లు రికార్డులు సృష్టించటం వల్ల ఉపాధి పనుల్లో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం నిధులను వేరే వాటికి మళ్లించటం వల్ల కూడా అనేక అవకతవకలకు కారణంగా ఉంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకల గురించిన అనేక మోసాలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.ఎవరైనా ఉపాధి పనుల అవినీతి మోసాన్ని బహిర్గతం చేస్తే వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. జార్ఖండ్‌లో ఉపాధి పథకం లో మోసాన్ని చూపించిన ఒక కార్యకర్త హత్య చేయబడ్డాడు. ఎన్‌జిఒలు నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలపై అధికారుల బృందం రాజస్థాన్‌లో కేసులు వేశారు. తనిఖీలకు వ్యతిరేకంగా శక్తివంతమైన లాబీ ముఠాలు ఉన్నాయి. జనాభాలో 70 శాతం ప్రజలు, శ్రామిక శక్తి గ్రామీణ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వ్యవసాయమే నేటికీ దేశానికి కీలకంగా ఉంది.పాలకుల విధానాల వల్ల ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లిన శ్రామికులు కోవిడ్ కాలంలో ఉపాధిని కోల్పోయి తిరిగి గ్రామాలకు వచ్చారు. వారిని గ్రామాలు ఆదరించాయి.

వారికి పని కావాలి. అందుకు వ్యవసాయ పనులతో పాటు అదనంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించినప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

**– ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

పరకాల, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1991 లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంట్ లో కీలక పాత్ర వహించినారు. 2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ,సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్యలతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతు దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్య%శీ% అడుగులు వేశారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని, పరకాల ఏజీపీ లక్కం శంకర్,



మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి,మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ఇనుగాల రమేష్, మహిళా అధ్యక్షులు పసుల విజయ, ఎస్సీ సెల్ బొమ్మకంటి చంద్రమౌళి, కొత్తపెల్లి రవి, గూడెల్లి సదన్న,మంద నాగరాజు, చందుపట్ల రాఘవ రెడ్డి,దుబాసి వెంకట స్వామి,పాడి ప్రతాప్ రెడ్డి, బొచ్చు మోహన్, ఎండి అలీ, దావు పరమేశ్వర్,ఉడుత సంపత్,యూత్ కాంగ్రెస్ మంద శ్యామ్, అల్లం శ్రీరామ్,దొమ్మటి నాని, మచ్చ సుమన్, బాసాని సుమన్, లక్కం వసంత,దాట్ల కోమల, కొడపాక ఐలయ్య, మంద వెంకటేష్, పసుల భద్రయ్య,నాగుర్ల శ్రీనివాస్, సోషల్ మీడియా గడ్డం శివకుమార్, చాడ రవీందర్ రెడ్డి,బొచ్చు కుమార్, జూపాక కిషన్, రాజేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు.

# ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మె

**–కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి**
**– మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ డిమాండ్**

ఏటునాగారం, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఐటీడీఏ ఏటునాగారం కేంద్రంగా చేస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెను ఉద్దేశించి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీర చందూలాల్ మరియు సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజన సంక్షేమ శాఖలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా విధులు నిర్వహిస్తున్న 2000 మంది సిఆర్టి లకు నెల నెల జీతాలు వచ్చే విధంగా చేశాము వీరికి 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6000 రూపాయలు ఉన్న జీతాన్ని 14 వేల రూపాయలు పెంచటం జరిగింది. మరియు 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యవతి రాథోడ్ మంత్రిగా ఉండగా 14000 జీతాన్ని 22 వేలకు పెంచడం జరిగింది ఆ తర్వాత మరియు 22,000 ఉన్న జీతాన్ని 29 వేల రూపాయల వరకు జీతాలు పెంచడం జరిగింది అదేవిధంగా కోవిడ్ పిరియడ్లో కూడా శాలరీస్ ఇవ్వడం జరిగింది, 12 నెలల వేతనం కూడా ఇప్పించడం జరిగింది. మరియు ప్రతి విద్యా సంవత్సరం జూన్ 12వ తారీకు రోజున్నే రాష్ట్రంలో ఉన్నటువంటి 2000 మంది సిఆర్టి ఉపాధ్యాయులను ఒకేసారి రెన్యువల్ చేస్తూ పాఠశాలలకు జరిగింది. ఇది వాస్తవంగా కాదా 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



ప్రభుత్వంలో గిరిజన ఓట్లతో గెలిసి ఒక కీలకమైన పంచాయితీరాజ్ శాఖలో మంత్రిగా కొనసాగుతున్న సీతక్క వారి శాఖలో పనిచేస్తున్న 92000 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక జీవో తీసుకొని వచ్చి వారికి నెలనెలా జీతాలు ఇస్తున్నారు. మరి మీకు ఓట్లు వేసిన గిరిజన ఉపాధ్యాయుల కుటుంబాలు ఏమి పాపం చేశారు మీరే సమాధానం చెప్పాలి ఈ వేదిక నుండి ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని టి ఆర్.ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. గత 20 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. మినిమం టైం స్కేలు (ఎంటిఎస్) ఇవ్వాలి. ప్రతి నెల ఒకటవ తారీఖు జీతాలు ఇవ్వాలి.

మహిళా సి ఆర్ టి ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. రాష్ట్రంలోని 2102 మంది సి ఆర్ టి లకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ లేనిపక్షంలో మా పార్టీ సి ఆర్ టి ల తరఫున గౌరవ శ్రీ హరీష్ రావు గారు గత అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది అంతే కాకుండా ప్రత్యక్షంగా వారితో కలిసి ఉద్యమం చేయడానికి వెనకాడే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు



ఆత్మకూర్, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ దిగ్గజం, ఆర్థిక సంస్కరణల ఆద్యుడు భారత దేశ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేసిన భారతదేశ మాధ్య ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ శుక్రవారం రోజు మరణించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి మౌనం పాటించారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ఎండి రహమతుల్లా తులసిరాజ్ యాదవ్ గంగన్న మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ జూరాల మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### అప్పులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసినం మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచులు




సూర్యాపేట, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పలువురు తాజా మాజీ సర్పంచ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా చివ్వెంల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్రెడ్డి, నూతనకల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డిలు మాట్లాడుతూ అప్పులు తెచ్చి గ్రామా ల్లో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 20 ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులు ఇస్తే అందులో 19తెలంగాణాకే రావడం మేం చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కనువిప్పు కలిగించి మా బిల్లులు వెంటనే విడు దల చేసేలా చూడాలని మహాత్మాగాంధీ విగ్రహానికి కి వినతిపత్రం అందిం చడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాజీ సర్పంచ్లు గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు నిర్మల గోవిందరెడ్డి, దారావతు భద్రు,మానస రాము, దారావతు వెంకన్న సుజాత, పుట్ట గురువేందర్, పల్లేటి నాగయ్య, హనుమంతరావులు పాల్గొన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి




జనగామ జిల్లా, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, రాజ్యాంగ బద్దంగా లభించే హక్కులను తెలియజేయాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ ,ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో కొత్త పారా లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటరీ లు జనగాం జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామానికి వెళ్లి చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలలో మమేక్యమై వారి కష్టసుఖాలను తెలుసుకొని చట్టపరంగా ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. పారా లీగల్ వాలంటరీ లు ప్రజలకు ముఖ్యంగా సమాజంలో బలహీన వర్గాలకు చెందిన వారు గౌరవముతో జీవించే హక్కు గురించి తెలుసుకునేలా రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన అన్ని హక్కులతో పాటు విధులు, బాధ్యతలను నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సీ విక్రమ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పారాలీగల్ వాలంటరీ లు తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కును ఎలా ఉపయోగించుకోవాలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, పారా లీగల్ వాలంటరీలకు తెలియజేశారు. సీనియర్ న్యాయవాది కర్ర ఎల్లారెడ్డి భారత రాజ్యాంగం గురించి వివరించారు. అలాగే చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం రవీంద్ర క్రిమినల్ చట్టాల గురించి పారా లీగల్ వాలంటరీలకు వివరించారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### – అధ్యక్షులు, కార్యదర్శులుగా ఈగ శ్రీనివాసరావు, కృష్ణ సుమంత్



వాసవి క్లబ్ కార్యదర్శి అయిత కృష్ణసుమంత్



వాసవి క్లబ్ కోశాధికారి నకిరకంటి వంశీ కృష్ణ



వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు

నేరేడుచర్ల, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలో 2025వ సంవత్సరానికి గాను వాసవి క్లబ్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఈగ శ్రీనివాస్ రావు, కార్యదర్శిగా అయిత కృష్ణ సుమంత్ కోశాధికారులగా నకిరకంటి వంశీకృష్ణలను నూతన సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం సాయంత్రం అసోసియేషన్ భవన్ లో ఎన్నుకోవడం జరిగింది. వాసవి క్లబ్ వారు 2025 గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి 1010 ఫారమును అందించినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ ఆర్యవైశ్య పెద్దలు కందిబండ శ్రీనివాస్, తడకమల్ల స్వామి, గోళ్ళ సుధాకర్, కట్టమూరి మధు రాచకొండ రవికుమార్, చందా కిషన్ మురారి శెట్టి రమేష్ వివిధ హోదాలలో ఉన్న అధికారులు, వాసవి క్లబ్ సభ్యులు మరియు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం

### – మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు



నేరేడుచర్ల, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ గ్రామంలో శుక్రవారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన చిత్ర పటానికి మండల కమిటీ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో వారికి పూలతో ఘన నివాళులర్పించి మౌనం పాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక రాజనీతిజ్ఞుడు భారతదేశాన్ని క్లిష్ట పరిస్తితుల్లో కాపాడిన నేత తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించిన వ్యక్తి నిగర్వి, నిష్కళంకుడు, నిరాడంబరుడు, వివాదరహితుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ శేషు, మండల నాయకులు బొల్లగాని సుబ్బు గౌడ్,యూత్ నాయకుడు పి రమేష్, ఎస్సీ నాయకులు ఉబ్బపెల్లి మల్లేష్ మైనార్టీ నాయకులు అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి



సంగెం, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని, దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి ఘటించిన నాయిని



హన్మకొండ, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. అయన మృతికి సంతాపంగా శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కిందన్నారు. 2005లో, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించింది, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రూపొందించింది. తర్వాత %వీ+చీ=జు+ూ%గా పేరు మార్చబడింది, ఇది గ్రామీణ కుటుంబాలకు 100 రోజుల వేతన ఉపాధి హామీనిచ్చింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఏం.ఎల్.సి. పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పో రేటర్ ఏ. నాగరాజు. బుద్ధా జగన్, నాయకులు కూర వెంకట్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, చక్రాల రఘు, డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్, కట్టా రఘుపాల్ రెడ్డి మొహమ్మద్ జాఫర్, గుంటి స్వప్న, మొహమ్మద్ అజ్గర్, పా లడుగుల ఆంజనేయులు, టి. మనోహర్, బి. శ్రీధర్ యాదవ్, క్రాంతి భరత్, షేక్ అహ్మద్, దండ్రే రమేష్, ఏదులాపురం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు బయలుదేరిన క్రీడాకారులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సాఫ్ట్ బాల్ మరియు సైక్లింగ్ క్రీడా పోటీలకు క్రీడాకారులను ఆర్టీసీ బస్సు ద్వారా చేరవేర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా మెదక్ లో జరిగే సాఫ్ట్ గా క్రీడకుగాను జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు మరియు కోచ్ కం మేనేజర్లు, అదేవిధంగా హైదరాబాదులోని మహేశ్వరం రోడ్డులో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడా పోటీలకు జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు బయలు దేరారు. ఇదేవిధంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీల షెడ్యూల్ ప్రకారం జిల్లా నుండి ప్రతి క్రీడకు గాను క్రీడాకారులను పంపించడం జరుగుతుంది.

# కరీంనగర్ కలెక్టర్ కు యూనిసెఫ్ ప్రశంస



కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 27 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ కి యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను శుక్రవారం , యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అందజేశారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలకు నాంది పలుకుతున్న జిల్లా కలెక్టర్, ప్రత్యేకంగా " పారిశుద్ధ్య కార్మికుల రక్షణ, భద్రతా, గౌరవం" పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి

1)వివిధ రకాల బీమా సౌకర్యం 100శాతం కల్పించుట.
2) ఎక్కడా లేని విధంగా ఆరోగ్య పరీక్ష కార్డుల పంపిణీ
3) నిరంతరం వైద్య పరీక్షలు జరిపించుట.
4) రక్షణ కవచాలు అందజేసి ,పని సమయంలో తప్పక వాడుకునేలా చేయుట.
5) పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ, సన్మానిస్తూ, ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సౌకర్యాల కల్పన,( కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స) తదితర అనేక కార్యక్రమాల పట్ల శ్రద్ధ కనబరుచుచున్న జిల్లా కలెక్టర్ గారికి యూనిసెఫ్ మూడు రాష్ట్రాల చీఫ్ "జిలాలెమ్. బి. టఫస్సీ" సంతకముతో కూడిన ప్రశంసలేఖను ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి కలిసి అందజేయడం జరిగింది. ఇదే సహకారం తర్వాత కాలంలో కూడా తప్పక ఉండాలని జిల్లా కలెక్టర్ యూనిసెఫ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ,యూనిసెఫ్ ష్ట్ర కన్సల్టెంట్ ఫణీంద్ర కుమార్ ,జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్తలు రమేష్, వేణు ప్రసాద్, క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు-శాఖలో కలకలం

### – ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యలపై వీడని మిస్టరీ
### – ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సింధు శర్మ




కామారెడ్డి: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో బుధవారం రాత్రి చోటు చేసుకున్న ఎస్ఐ, మహిళా కాని స్టేబుల్తో పాటు, ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఆత్మహత్య పోలీసుశాఖలో కలకలం రేపింది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు రెస్క్యూ ఆపరేషన్ ద్వారా గజ ఈతగాళ్ల సాయంతో గాలించి ముగ్గురి మతదేహాలను పోలీసులు బయటకు తీశారు. ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. 'కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడిస్తాం' అని ఎస్పీ సింధు శర్మ మీడియాకు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న ఎస్సై సాయికుమార్ది మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం. ఆయనకు భార్య, ఓ కుమారుడు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భవతి. కానిస్టేబుల్ శృతి భర్తతో విడాకులు తీసుకొని కుటుంబ సభ్యులతో గాంధారిలో నివసిస్తోంది. బీబీపేట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తోంది. నిఖిల్ది బీబీపేట్ మండల కేంద్రం. ఆయన అక్కడే ఓ సొసైటీలో ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఎస్సై, కానిస్టేబుల్కు ఉన్న సంబంధమేంటి?, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు?, ఒకేసారి ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడానికి బలమైన కారణాలేంటి? అనే కోణంలో పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు మృతదేహాలను పరిశీలించారు. మరణానికి గల కారణాలను పోలీసుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

# తెలుగు వికీపీడియాపై అందరికీ అవగాహన అవసరం

**- తెలంగాణ ప్రభుత్వభాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ**




ముషీరాబాద్: తెలుగు వికీపీడియాపై అందరికీ అవగాహన అవసరమని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో తెలుగు వికీపీడియా లక్ష వ్యాసాల ప్రస్థానం కార్యక్రమంలో "వికీపీడియా గురించి మీకు తెలుసా?" అనే ఉచిత పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి వికీపీడియా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్‌సైక్లోపీడియాకు ఉన్న ప్రాముఖ్యత మనందరికీ తెలిసిందేనన్నారు. 2001లో ఆన్‌లైన్‌లో ప్రారంభించిన ఈ వికీపీడియాకు కూడా ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. అలాగే తెలుగు వికీపీడియా కూడా చాలా వేగంగా అభివృద్ధి చెందుతూ లక్ష వ్యాసాలను దాటి, భారతీయ భాషల వికీపీడియాల్లో ఎక్కువ వ్యాసాలను కలిగి ఉన్న జాబితాలోకి చేరడం గర్వించదగ్గ విషయం అన్నారు. కలెక్షన్ ఆఫ్ ఆల్ ది ఎక్స్పీరియన్స్ అవన్నీ కలిపితేనే ఒక నాలెడ్జిగా కొలమానంగా అయిందని వివరించారు. వికీపీడియన్స్ అంతా కలిసి స్వచ్ఛందగా వికీ వ్యాసాలు రాస్తున్నారని చెప్పారు. అనంతరం, వికీ పీడియాలో వ్యాసాలు రాసిన వారికి సన్మానం చేశారు. అలాగే బుక్ ఫెయిర్‌లోని తెలుగు వికీపీడియా స్టాల్ నిర్వహణలో పాల్గొన్న వికీమీడియన్లకు సత్కారాన్ని చేసి జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, బుక్ పెయిర్ సెక్రటరీ వాసు, పాశం యాదగిరి, వికీపీడియన్లు కృపాల్ కశ్యప్, వి.జె. సుశీల, గుంటు పల్లి రామేశం, ప్రణయ రాజ్ వంగరి, నాగరాణి బేతి తదితరులు పాల్గొన్నారు.

# ఓ కన్ను రాష్ట్రంపై .. మరో కన్ను దమ్మపేటపై

**- జర్నలిస్టులకు అండగా ఉంటామని వ్యాఖ్య**
**- ఇందిరమ్మ గృహ నమూనా ఇంటికి భూమిపూజ**
**- దరఖాస్తుదారులతో ఫోన్‌ఇన్**



దమ్మపేట: రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం ఒక కన్ను వేసి ఉంచుతామని, మరోకన్ను దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంపై ఉంచుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట మండలంలోని నాచారం గ్రామంలో గున్నేపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో ప్రభుత్వం నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నీటి పారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహ నమూనా ఇంటికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇంటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, సంవత్సరానికి 20లక్షల చొప్పున 80 లక్షల ఇండ్లు నిర్మిస్తామని, అందులో జర్నలిస్టులకు స్థలం ఉన్న వారికి తొలి జాబితాలో కేటాయిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలన్నీ తనకు తెలుసునని, వారికి అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల జరిగిన భూ బదలాయింపులు, వారసత్వపు బదలాయింపులు, ఇతర బదలాయింపులు జరిగినటు వంటి వాటిని డిప్యూటీ తహసీల్దార్ ద్వారా రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు.

# రూ.50 పత్తి ధర తగ్గింపుపై రైతుల ధర్నా



సీసీఐ నిర్ణయించిన ధర రూ.7,521 గాకుండా రూ.50 తగ్గించి కొనడం పట్ల ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని రైతులు ధర్నాకు దిగారు. అంతర్‌రాష్ట్ర రహదారిపై బైటాయించారు. బేల, జైనథ్ ఎస్సైలు దివ్యభారతి, పురుషోత్తం నచ్చచెప్పినా ధర రూ.50పెంచే వరకు నిరసన విరమించేది లేదని, సీసీఐ అధికారులు వచ్చే వరకు రోడ్డుపై నుంచి లేవబోమని తెలిపారు. సుమారు 3గంటలు చేపట్టిన ధర్నాతో మూడుకిలో మీటర్ల మేర వాహనాలు నిలిచి పోయాయి. సీసీఐ అధికారి వచ్చి ధర ఎందుకు తగ్గించాల్సి వచ్చిందో తెలియజేయాలన్నారు. రైతులను, నాయకుల ను సముదాయించే ప్రయత్నం చేసినా జిల్లా కేంద్రంలో ఉన్న ధరను ఇచ్చే వరకు ధర్నా విరమించే ప్రసక్తి లేదన్నారు. చివరకు అధికారులు రైతుల డిమాండ్‌కు దిగి వచ్చి జిల్లా కేంద్రంలో ఉన్న ధరను ఇస్తానని చెప్పడంతో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా నాయకులు గంబీర్ ఠాక్రే మాట్లాడుతూ దేశం మొత్తంలో సీసీఐ పత్తి కొనుగోలుకి ఒకే ధర ఉండాలని కానీ మద్దతు ధరకు బదులు బేలలోనే రూ.50తక్కువ చెల్లించడం రైతులకు తీవ్ర అన్యాయమని, రైతులు కొత్తదేమీ అడగడం లేదని, తమకు జిల్లా కేంద్రంలో ఉన్న ధరనే ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కళ్లెం ప్రమోద్‌రెడ్డి, దేవన్న, జక్కుల మధుకర్, సతీష్ పవార్, మంగేష్ ఠాక్రె, పీఏసీఎస్ చైర్మెన్‌లు బాల్ చందర్, జితేందర్, తేజరావ్ మస్కె, విపిన్ ఖోడే, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# షాడో ఎమ్మెల్యే....

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించి, మంత్రిగా పనిచేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, గత అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. ఎర్రబెల్లిపై పోటీ చేసేందుకు కాంగ్రెస్ తరపున అమెరికాలో స్థిరపడ్డ ఝాన్సీరెడ్డి సిద్ధంకాగా, పౌరసత్వ సమస్యతో పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. దాంతో ఆమె కోడలు యశస్వినిరెడ్డి బరిలో నిలిచి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై భారీ మెజారిటీతో గెలుపొందారు. యశస్విని రాజకీయాలకు పూర్తిగా కొత్తముఖం అవ్వడంతో ఆమె తరపు ఎన్నికల ప్రచారంలో ఝాన్సీరెడ్డి అన్నీ తానై వ్యవహరించారు. పాలకుర్తి ప్రజలకు వందల హామీలు ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా క్షణాల్లో వాలిపోతానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటుగా తన సొంత నిధులతో సమస్యలు తీర్చి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని వాగ్దానాలు గుప్పించారు. ఝాన్సీ రెడ్డి మాటలు విశ్వసించిన ఓటర్లు ఆమె కోడలు యశస్వినిరెడ్డికి పట్టం కట్టారు. కోడలి విజయం తర్వాత కూడా ఝాన్సీరెడ్డే షాడో ఎమ్మెల్యేగా చక్రం తిప్పుతున్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఫీడ్ బ్యాక్ తెలుసుకునేందుకు ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సర్వే చేయించుకున్నారంట. ఆ సర్వేలో ఝాన్సీ రెడ్డికి దిమ్మతిరిగే ఫీడ్ బ్యాక్ ఇచ్చారంట పాలకుర్తి ప్రజలు. ఓట్ల కోసం గ్రామగ్రామానికి తిరిగి దండాలు పెట్టిన ఆమె, కలుద్దామని వెళ్తే కనీసం సమయం ఇవ్వట్లేదని మండిపడ్డారంట. ఆమె చుట్టూ చేరిన కోటరీ కలవడానికి వెళ్తే.. ఎందుకు వస్తున్నారంటూ వెళ్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారంట. నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న పాలకుర్తి సీనియర్ నేతలు సైతం సర్వేలో పూర్తి నెగిటివ్‌గా రియాక్ట్ అయ్యారంట ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని కాదని పదవులకు రేట్లు ఫిక్స్ చేసి అమ్ముకున్నారని, సంవత్సరం మొత్తం సెగ్మెంట్లో పార్టీ కార్యక్రమాల ఖర్చులు భరించేలా ఒప్పందాలు చేసుకొని పోస్టులు అమ్ముకున్నారని ఫైర్ అయ్యారంట. ఇళ్లు లేని పేదలకు సొంతంగా ఇల్లు కట్టిస్తానని, నిరుద్యోగులకు అధికారంలోకి రాగానే కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇలా ఝాన్సీరెడ్డి చాలా హామీలే ఇచ్చారు. ఆమె తాజాగా చేయించుకున్న సర్వేలో పాలకుర్తి వాసులు వాటన్నిటిపై నిలదీశారంటున్నారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ప్రతీ తండాకు పదుల సంఖ్యలో హామీల వర్షం కురిపించిన ఝాన్సీ రెడ్డి ఇప్పుడు వాటి ఊసే ఎత్తట్లేదని తండా వాసులు సర్వే చేయడానికి వచ్చిన వారి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారంట. సర్వేలో వ్యతిరేకత ఆ రేంజ్లో ఉంటే గ్రౌండ్‌లెవల్లో ఝాన్సీరెడ్డిపై వ్యతిరేకత అదే రేంజ్లో కనిపిస్తోందంటున్నారు. తమ గ్రామాల్లోని సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వద్దకు వెళ్తే ఝాన్సీరెడ్డికి కోపం వస్తుందంట. ఝాన్సీ రెడ్డి షాడో ఎమ్మెల్యే అని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి కానీ, అసలు తానే ఎమ్మెల్యేనని ఆమె ఫీలవుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు చిర్రుబుర్రులాడుతున్నారు. ఆ క్రమంలో యశస్విని రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేసిన గ్రామస్థాయి కార్యకర్తల నుండి సీనియర్ నాయకుల వరకు.. ఝాన్సీ రెడ్డి తీరుపై మండిపడుతున్నారు. ప్రజాసేవ పక్కనపెట్టి ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఎవరైనా పద్ధతి మార్చుకోమని నచ్చచెప్పాలని చూస్తే.. నా మాటే శాసనం.. అని సినీ డైలాగ్‌లు చెప్తున్నారంట. ఝాన్సీ రెడ్డి నియంతృత్వ వైఖరిపై పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మహామహా?లకే చెప్పులు దండలు వేసామని, తమ గ్రామ సమస్యలు తీర్చకుంటే ఊరుకునేది లేదని సర్వేకు వెళ్ళిన వారికి పలుచోట్ల ఘాటుగా స్పష్టం చేశారంట. అదలా ఉంటే ప్రస్తుతం పాలకుర్తిలో ఝాన్సీరెడ్డి స్వయంగా సర్వే చేయించుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ తన కోడల్ని రాజీనామా చేయించి ఉపఎన్నిక ద్వారానే ఎమ్మెల్యేగా గెలవాలని చూస్తున్నారా..? అందుకే సర్వేలు చెయించుకుంటున్నారా? అన్న డౌట్లు వ్యక్తమవుతున్నాయి.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం

**సిపిఐ జిల్లా నేత,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**

కోరుట్ల: శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు..గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి. ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు.. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందని అన్నారు. హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిందన్నారు ఈ పోరాటగటం చరిత్రలో నిలిచిందన్నారు.. 1952లో మొదటిస్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్సభ స్థానంలోపోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సాధించ బడిందన్నారు... నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.. ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు..ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, ఉస్మాన్, ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు, సాంబార్, మహేష్ ,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీకృష్ణ ,సమీర్, గుండేటి పోశెట్టి, దాసరి మనోహర్, ఎస్ కే చాంద్, పాషా తదితరులు పాల్గొన్నారు..

# నాగపూర్ టూ అమెరికా... వయా కెనడా

ముంబై: కెనడా నుంచి అమెరికాకు భారతీయుల అక్రమ రవాణాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ దృష్టి సారించింది. యువత డాలర్ డ్రీమ్స్‌ను క్యాష్ చేసుకునేందుకు ఏజెంట్ మాఫియా అక్రమ చొరబాట్లకు తెరలేపింది. కెనడా, అమెరికాలో విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించే వారిని ట్రాప్ చేస్తున్న వైనాన్ని ఈడీ గుర్తించింది. ప్లేస్‌మెంట్స్ పేరిట మనీలాండిరింగ్‌తో భారీగా డబ్బులు దండుకున్నట్టు దర్యాప్తులో తేల్చింది. ఈ దందాకు తెరలేపిన కెనడాలోని కొన్ని కాలేజీలు, ఇండియన్ ఏజెన్సీలపై దర్యాప్తు చేపట్టారు ఈడీ అధికారులు. 2002లో కెనడా నుంచి అక్రమంగా అమెరికాకు తరలిస్తుండగా గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం చలిని తట్టుకోలేక చనిపోయారు. మానిటోబా ప్రావిన్స్‌లో జూ-కెనడా సరిహద్దులోని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ పరిధిలో 19 జనవరి 2022న, జగదీష్ పటేల్ (39), వైశాలి జగదీష్ పటేల్ (37), విహంగీ జగదీష్ పటేల్ (11), మూడేళ్ల ధార్మిక్ జగదీష్ పటేల్ సరిహద్దుకు 12 కిలోమీటర్ల దూరంలో చనిపోయారు. ఈ ఘటన ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తోపాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. కూపీలాగిన కొద్దీ ఇండియా టూ అమెరికా వయా కెనడా దళారుల అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. అమెరికాలో ప్లేస్‌మెంట్స్ పేరు చెప్పి బారత యువతను దగా చేస్తున్నాయి కొన్ని సంస్థలు. ముందుగా విద్యార్థులకు కెనడాలోని కాలేజీల్లో అడ్మిషన్లు ఇప్పిస్తుంటారు.

కానీ కెనడాకు వెళ్లాక అక్కడి కాలేజీల్లో చదవకుండా.. ఫీజు రిటర్న్ తీసుకుంటున్నారు. కెనడా సరిహద్దు నుంచి వారిని అక్రమంగా అమెరికాకి పంపిస్తున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి దళారులు 60 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించారు. ముంబయి, నాగ్‌పూర్ కేంద్రంగా ఇలాంటి దందా చేస్తున్న రెండు ఏజెన్సీలను ఈడీ అధికారులు గుట్టురట్టు చేశారు. ఏటా 35 వేల మందిని కెనాడా ద్వారా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. ఈ వ్యవహారం సహా మనీలాండరింగ్ డొంక కదిలిస్తున్నారు ఈడీ అధికారులు.

# లగచర్ల ఘటనలో తప్పు చేసిన వారిని ఉపేక్షించం

**- కోర్టులో ఉన్న విషయాలపై నరేందర్‌రెడ్డి మాట్లాడడం సరికాదు**
**- దాడి ఘటనలో అన్ని ఆధారాలూ ఉన్నాయి**
**- విచారణకు సహకరించకుంటే బెయిల్ రద్దు కోరతాం : పరిగిలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఐజీ సత్యనారాయణ**



పరిగి: వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యులైన వారినెవ్వరిని వదలబోమని ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు. పరిగి పట్టణ కేంద్రంలో ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి బుధవారం ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు విచారణను ప్రభావితం చేసే విధంగా ఉన్నాయని అన్నారు. విచారణనకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ప్రభావితం చేయొద్దనే నిబంధనలు ఉన్నాయని, దానికి విరుద్ధంగా నరేందర్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. సురేష్ కావాలనే కలెక్టర్ దృష్టి మళ్లించి గ్రామంలోకి తీసుకెళ్ళాడని, పథకం ప్రకారమే సురేష్ అనుచరులు రాళ్ళు, కర్రలతో కలెక్టర్, అధికారులపై దాడి చేశారని తెలిపారు. దాడికి ముందు రోజే పట్నం నరేందర్ రెడ్డి, సురేష్ కలిసి దాడి చేయాలని పథకం పన్నారన్నారు. దాడికి వారం ముందే పట్నం నరేందర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో తిరిగి దాడి చేయాలని ప్రజలను రెచ్చగొట్టారని, అది సోషల్ మీడియాలో వైరల్ కూడా అయిందన్నారు. దాడి చేసిన 17 మందికి కనీసం భూమి కూడా లేదన్నారు. సురేష్, మహేష్‌ల భూమి ఫార్మా కంపెనీలో పోవడం లేదన్నారు. కలెక్టర్ సౌమ్ముడు కాబట్టి లగచర్లకు పోలీసులు వస్తామంటే వద్దన్నాడని తెలిపారు. 'అక్రమంగా కేసులు పెట్టారు అనేది తప్పు. నిఘా వైఫల్యం కానే కాదు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. పోలీసు బందోబస్తుతోనే అక్కడికి వెళ్ళాం. దాడిలో పాల్గొన్న నిందితులను ఎవ్వరినీ పోలీసులు కొట్టలేదు. జడ్జి ముందు కూడా చెప్పలేదు. నరేందర్‌రెడ్డి ఫోన్ పాస్వర్డ్ చెప్పకుండా విచారణకు సహకరించడం లేదు. సురేష్ తన సిమ్ కార్డు విరిచి ఏదో వాహనంలో పడేశానని చెబుతున్నాడు.' అని ఐజీ తెలిపారు. వీరు విచారణకు సహకరించకపోతే బెయిల్ రద్దుకు కోర్టులో పిటిషన్ వేస్తామని తెలిపారు. నిందితుడికి బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్ళిన ఘటనలో జైలు అధికారులపై చర్య తీసుకున్నట్టు తెలిపారు. సురేష్‌కు సంబంధించిన కొన్ని ఆడియోలు తమ వద్ద ఉన్నాయని, సమయమొచ్చినప్పుడు బయటపెడుతా మన్నారు. 'దాడికి ముందు లిక్కర్ ఎక్కడి నుంచి వచ్చింది. దాడి ప్లాన్‌లో ఎవరెవరూ ఉన్నారు అనేది దర్యాప్తు చేస్తున్నాం. అన్ని కోణాల్లో దర్యాప్తు చేశాకే.. ఎఫ్ఆర్ఐలో పేర్లు చేర్చాం.' అని తెలిపారు. కోర్టులో విచారణలో ఉన్న కేసుపై నరేందర్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడటం తగదన్నారు. పోలీసులు శాంతిభద్రతల కోసమే పని చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో అమాయకులు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. ఈ సమావేశంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానికి నివాళ్లు..



ఆదిలాబాద్ టౌన్: నిజాయితీకి, నిబద్ధతకు, నిరాడంబరతకు నిలువుటద్దం ఆర్థికవేత్త మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేశారు. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అశ్రు నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కంది మాట్లాడుతూ.. నేడు తన లాంటి ఎంతో మంది రైతు బిడ్డలు వ్యాపార వేత్తలుగా ఎదగడానికి కారణం ఆయన సంస్కరణలే అన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న వేళ ఆర్థిక మంత్రిగా తన దైన శైలిలో పలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టిన మేధావి అని కొనియాడారు. దేశాన్ని లైసన్స్ రాజ్ నుండి సంస్కరణలవైపు మళ్లించిన గొప్ప నేత అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీతో పాటు దేశానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ప్రొఫెసర్ గా , ఎకనామిస్ట్ గా ,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా ,ఆర్థిక శాఖా కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గా, యూజీసీ చైర్మన్ గా, ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఎనలేని సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మన్మోహన్ సింగ్ అని గుర్తు చేసారు. దేశ జీడీపీ 3శాతంగా దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు ఆనేక ఆర్థిక సంస్కరణలతో వృద్ధి రేటును పరుగులు పెట్టించిన ఆర్థిక మేధావి అన్నారు. దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మహానుభావుడన్నారు. ఆయన మృతికి సంతాపగా ఏడు రోజులు సంతాపదినాలుగా పాటిద్దామన్నారు. అనంతరం సభలో పలువురు నేతలు దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, సయీద్ ఖాన్, పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, నాయకులు గిమ్మ సంతోష్ రావు, మునిగేల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీష్,ఆవుల వెంకన్న, సంద నర్సింగ్, రామ్ కుమార్, భూమన్న, లక్ష్మణ్, షేక్ ఇమ్రాన్, జాఫర్ అహ్మద్, నాయకుడు షకీల్, పోరెడ్డి కిషన్,కొండూరి రవి ఉన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షల సందేశాలతో జాగ్రత్త




హైదరాబాద్: 'నూతన సంవత్సర శుభాకాంక్షలు' పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం సిద్ధమవుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో కొత్త ఏడాదిలో అడుగుపెట్టబోతున్నాం. డిసెంబరు 31 అర్ధరాత్రి 12 గంటల నుంచే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం పరిపాటి.

సైబర్ నేరగాళ్లు ఈ ఉచ్చుకతనే తమకు అనుకూలంగా మార్చుకొనున్నారు. ఈ క్రమంలో సాధారణంగా కాకుండా రకరకాల చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని పంపవచ్చుని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని సెల్‌ఫోన్లకు సందేశాలు వస్తున్నాయి. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే పంగనామాలు తప్పవు.

ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి మీ ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనంలోకి వెళ్లిపోతుంది. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్దఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ సోమవారానికి వాయిదా



హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో అల్లు అర్జున్ వర్చువల్‌గా నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టుకు నేరుగా వెళ్లాల్సి ఉండగా.. ఆన్‌లైన్ ద్వారా హాజరవుతారని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. న్యాయమూర్తి అనుమతించడంతో అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని న్యాయవాదులు నాంపల్లి కోర్టుకు తెలిపారు.

# ప్రజా సమస్యలపై నిత్యం సీపీఐ(ఎం) పోరాటాలు



**- రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు**

**- మహాసభలకు రూ.12 లక్షల విరాళం**

**- అందించిన టీఐడీసీ కార్మికులు**

పటాన్‌చెరు: ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిత్యం ఉద్యమిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో టీఐడీసీ కార్మికులు మహాసభల కోసం విరాళంగా రూ. 12 లక్షలా ఆరు వేల చెక్‌ను చుక్క రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్మిక హక్కుల కోసం సీపీఐ(ఎం) ఎల్లవేళలా ఉద్యమిస్తోందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యలపై పోరాడుతున్నదన్నారు. సీపీఐ(ఎం) నాయకత్వం వహిస్తున్న చోటనే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నారన్నారు. సంగారెడ్డిలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు జరుగుతుండడంతో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, టీఐడీసీ కార్మికులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, సుధాకర్ గౌడ్, జామి శ్రీను, భద్రం, శ్రీరాములు, వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష



**- ఎర్రజెండాల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం : సీపీఐ శతజయంతి సభలో కూనంనేని**

ఖమ్మం: కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సీపీఐ శతజయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో ఆ పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ధర్నా చౌక్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ప్రదర్శన సాగింది. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పార్టీ పుట్టుక నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని, దాదాపు ఒకే సమయంలో ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్ దేశ విచ్చిన్నాన్ని కోరుకుంటే భారత కమ్యూనిస్టుపార్టీ కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సంపన్నవర్గాల కోసం పనిచేసిందని టాటా, బిర్లా, గోయంకా, మఫత్లాల్ లాంటి పారిశ్రా మిక వేత్తల కోసం కాంగ్రెస్ పని చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం కమ్యూనిస్టులదేనని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే అనేక చట్టాలొచ్చాయని అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. కమ్యూనిస్టుల తాగ్యాలతో తెలంగాణ పునీతమైందన్నారు. భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. భవిష్యత్‌లో కమ్యూనిస్టుల ఐక్యత విలీనానికి సీపీఐ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# 8 కోట్లు వసూలు చేసిన మహిళా కానిస్టేబుల్

కరీంనగర్: డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, అనంతరం బ్లాక్ మెయిల్ చేస్తూ పలువురిని ముప్పుతిప్పలు పెట్టి దాదాపు రూ. కోటి వరకు దండుకుంది ఓ మహిళా హోం గార్డు. ఏకంగా పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ వ్యవహరించిన తీరు ఆ శాఖకే కళంకం తెచ్చిపెట్టేలా ఉంది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..వేములవాడలో హోంగార్డుగా పనిచేస్తుండగా రాజన్న ఆలయ అనే మహిళ.. అదే జిల్లాలో ఏఈగా పనిచేసి రిటైర్డ్ అయిన శేఖర్‌తో కొంత కాలం క్రితం పరిచయం పెంచుకుంది. తన భర్త ఆరోగ్యం బాగాలేదని నమ్మబలికి అతని నుంచి రూ. 5లక్షలు వసూలు చేసింది. కొన్ని రోజుల తర్వాత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని శేఖర్ అడిగాడు. దీంతో సదరు హోం గార్డు శేఖర్ ఫొటోలు మార్ఫింగ్ చేసి.. వాటి ద్వారా బ్లాక్ మెయిల్‌కి దిగింది. దీంతో బాధితుడు వేములవాడ ఠాణాలో డిసెంబర్ 5న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఆ తర్వాత వేములవాడ రూరల్ మండలం అనుపురానికి చెందిన పరశురామ్‌తో లేడీ హోంగార్డు పరిచయం పెంచుకొని ఇలాగే బ్లాక్ మెయిల్ చేసి రూ.45 లక్షలు కాజేసింది. మోసపోయిన పరశురాం అక్టోబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో ఇద్దరు న్యాయవాదులు కలిసి ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూ మరో రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో వేములవాడ ఠాణా, హైదరాబాద్‌లో డిసెంబర్ 3న వేరు వేరు కేసులు నమోదయ్యాయి. మరో ఘటనలో వేములవాడలోని సుభాష్‌నగర్‌లో సుజాతతో ఆమె మహిళా కానిస్టేబుల్‌గా పరిచయం చేసుకున్నది.

ఖరీదైన కార్లలో ఆమె దగ్గరికి వస్తూ పరిచయం పెంచుకుని, అప్పుడప్పుడూ రూ.9 లక్షలు అప్పు తీసుకుంది. డబ్బులు అడిగితే రేపు మాపు అంటూ ముఖం చాటేయసాగింది. మోసపోయానని గ్రహించిన బాధితురాలు డిసెంబర్ 11న వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆర్థికంగా ఉన్న పలువురితో పరిచయాలు పెంచుకుని ఈ కిలేడీ కానిస్టేబుల్ రూ. కోటి దాకా లూటీ చేసింది. మొత్తం 8 కేసులు ఆమెపై నమోదయ్యాయి.

# వర్గ రహిత సమాజమే కమ్యూనిస్టు సిద్ధాంతం




**- దేశంలో ఇంకా సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు**

**- వామపక్ష పార్టీల ఐక్యతతో అధికారం చేపట్టే ఆవశ్యకత ఉంది : సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో చాడ, పల్లా**

అబ్దుల్లాపూర్ మెట్: వర్గరహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు సిద్ధాంతమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి, పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్ పేటలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభాధ్యక్షులుగా ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్ వ్యవరించారు. సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వర్గరహిత సమాజ నిర్మాణం, ఆత్మగౌరవం పోరాటం, దున్నేవాడికే భూమి అనే సిద్ధాంతాల కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సుమారు 4,500 మంది కమ్యూనిస్టు నాయకులు ఆత్మబలి దానాలు చేసి సుమారు పది లక్షల వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల సంక్షేమ కోసం సీపీఐ పనిచేస్తుందని తెలిపారు.

అమరవీరుల ఆశయ సాధనలో నిరంతరం పయనిస్తూ ఏనాటికో ఓ నాటికి పార్లమెంట్‌పైన సీపీఐ జెండా ఎగరేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వామపక్ష పార్టీల ఐక్యతతో అధికారం చేపట్టే ఆవశ్యకత ఉందన్నారు. పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ రేవంత్ సర్కారు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబ సభ్యులను ఆదుకోవాలని, వాళ్లపై పెట్టిన కేసులను ఎతివేయాలని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఇబ్రహీం పట్నం మాజీ శాసనసభ్యులు సీపీఐ సీనియర్ నాయకులు కోండి గారి రాములు, సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిటి శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్,వేణుగోపాల్ చారి, కాటి అరుణ, పట్టినవనీత ,కేతరాజు నరసింహ తగిలి మధు, యేశాల నరసింహ, దాసరిప్రసాద్, పొన్నాల యాదగిరి పాల్గొన్నారు.

# యాదవులను చైతన్యవంతులు చేయడానికి కృషి చేయాలి

**- యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల: జిల్లాలో ఉన్న యాదవులందరిని చైతన్య పరచడానికి యాదవ విద్యావంతులు, మేధావులు అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్, రెబ్బాస్ మల్లన్న యాదవ్ సుభాష్ యాదవ్ అన్నారు..

జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లీ ఫంక్షన్ హాల్లో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించి యాదవుల చైతన్యం,ఐక్యత,సమస్యల పరిస్కారం సభ్యత్వ నమోదు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు.. అనంతరం సభ్యత్వాలు తీసుకున్న సంఘ సభ్యులకు రసీదులను అందించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అడహాక్ కమిటీ బుగ్గారాం మండల ఇంచార్జీలుగా ఎరవేణి వినోద్ యాదవ్, దొరగాండ్ల జగన్ యాదవ్ పెద్దినేని రాజేందర్ యాదవ్ లను ప్రకటించారు..

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎరవేణి వినోద్, పర్మాల రాజ శేఖర్,చిన్న గంగయ్య,చేదరి మల్లేశం ,గంతిల సురేష్ ,పర్మాల రాజేష్ ,సత్తన్న ,పెద్దినేని రాజేష్,జక్కుల భూమేష్,మోతుకు మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి



**- రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొడుదాం : సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా**

**- పార్టీ శతవార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపు**

హైదరాబాద్: మతోన్మాద, అవినీతి, అప్రజాస్వామిక, విధానాల కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, వామపక్షవాదులు ఐక్యంగా ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అజీజ్ పాషా మాట్లాడుతూ సీపీఐ వందేళ్ల ప్రస్థానంలో భారత స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ఇప్పటి వరకు అనేక త్యాగాలు, వీరోచిత పోరాటాలున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు అధ్వాన్నంగా సాగుతున్నాయనీ, ప్రజా సమస్యలు చర్చకే రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా సీపీఐ నిర్మాణాత్మక పాత్రను పోషించిం డం తో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలను చేపట్టిందని గుర్తు చేశారు. గతంలో రాజ్యసభ చైర్మెన్లు గౌరవంగా వ్యవహరించేవారనీ, ప్రస్తుతం బిజేపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వెట్టి నుంచి ఈ ప్రాంత ప్రజలను విముక్తి చేశామని అన్నారు. భూమి చట్టాలు, సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు తమ పార్టీ ప్రజాసంఘాల పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ఎప్పటికైనా భారతదేశంలో ఎర్ర జెండా ఎగరవేసేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీకి కూడా ప్రస్తుతం ఒంటరిగా పోటీ చేసి తిరిగి అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చేందుకు పోరాటాలు సాగించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కమ్యునిస్టులకు ప్రపంచ వ్యాప్తంగా అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. నేపాల్, లాటిన్ అమెరికా లాంటి దేశాల్లో అధికారం చేపట్టడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ మాట్లాడుతూ నల్లగొండలో ఈ నెల 30న జరగనున్న పార్టీ శతవార్షికోత్సవాల ప్రారంభసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా జిల్లా పోలీసుల విధులు

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల: జిల్లాలో సమర్థవంతంగా పోలీసుల విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలకు కృషి చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో నిరంతరం సాగే సంస్కరణలకు అనుగుణంగా జిల్లా పోలీసు పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు. నేరాలు,శాంతిభద్రతల పరిస్థితులను పరిష్కరించడం మాత్రమే కాకుండా శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ జగిత్యాల జిల్లా మత పరంగా సున్నితమైన ప్రాంతంగా ఉన్నప్పటికీ అందరితో పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి పని చేస్తుందన్నారు. తీవ్రవాదుల ప్రాబల్య ప్రాంతంగా చరిత్ర ఉన్నప్పటికీ ప్రేరేపించే మూల కారణాలను తొలగించడానికి జిల్లా పోలీసు విస్తృతమైన మార్పులను తెలియచేసి ఒక బృందంగా విజయం సాధించామన్నారు. కేవలం పౌరులకు నేర రహిత వాతావరణంలో మెరుగైన జీవనానికి అనువదిస్తుందన్నారు. అంతేకాకుండా నా ఆటో ఈజ్ సేఫ్, మెగా జాబ్ మేళా, సేఫ్-రైడ్ వేర్ హెల్మెట్, షీ టీమ్స్, ఏ హెచ్ టి యూ, ఆపరేషన్ ముస్కాన్, ప్రతి సోమవారం బాధితుల కోసం గ్రీవెన్స్ సెల్, హెచ్ ఓ పి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బందోబస్త్ విధులు, కమాండ్ వంటి అనేక కొత్త సవాళ్లు, కార్యక్రమాలు, ఆవిష్కరణలతో ఎన్నో విజయాలను జిల్లా పోలీసు సొంతం చేసుకోన్నదన్నారు. నియంత్రణ, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, పరేడ్ గ్రౌండ్, ప్రభుత్వ సహకారంతో కొత్త ప్రధాన కార్యాలయం నిర్మాణం, నూతన డిపిఓ భవనం నిర్మాణం, ప్రారంభోత్సవం, రాష్ట్ర పండుగల వేడుకలు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు మెగా మెడికల్ క్యాంపు, జిల్లాలోని యువతకు అండగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడిం చారు. భరోసా సెంటర్ ఏర్పాటుతో పాటు భరోసా కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి స్థల సేకరణ, మతపరమైన పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ప్రత్యేకత అని తెలిపారు. గోదావరి నది ఒడ్డున వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద సహాయక చర్యల్లో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తనదైన పాత్ర పోషించిందన్నారు. సమర్థవంతంగా, చురుకైన, తెలివైన పోలీసింగ్ ని అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చెప్పుకున్నారు. అందరినీ కలుపుకొని ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని తాము మీ ఇంటి వద్దే ఉన్నామని అనే ప్రధాన సందేశాన్ని ప్రతి పౌరునికి చేరవేయాలని జగిత్యాల పోలీస్ కోరుకుంటున్నట్లు తెలిపారు.పట్టణంలో పెరిగిన నేరాలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కంటే పట్టణ పోలీస్ స్టేషన్లో నేరాల రికార్డులు అధికంగా నమోదు కావడంతో పెరిగిన క్రైమ్ నివేదికను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా నియంత్రించేందుకు కృషి చూస్తామన్నారు. జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోనే ఆరు ఆరు నెలల కాలంలోనే దాదాపు 25 వరకు ద్విచక్ర వాహనాలు,పట్టణంలో 20 ఇళ్ళ లో దోపిడీలు జరిగినట్లు సమావేశంలో పాల్గొన్న పలువురు పాత్రికేయులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో కూడా ఒక చోరీ జరిగిందని, రికవరీ విషయంలో టౌన్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. ఇచ్చే ఫిర్యాదులకు కనీసం దర్యాప్తు కూడా చేపట్టడం లేదని, పట్టణంలో భద్రతా విషయంలో సామాన్య భాదితులకు భరోసా లేదని పట్టణ పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు.

# అదిలాబాద్ జిల్లాల్లో పులి భయం...

అదిలాబాద్: తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది పెద్ద పులి. గత నెల రోజులుగా పులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ దగ్గర మహిళపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పులి దాడితో మరోసారి సరిహద్దు గ్రామాల్లో అలజడి మొదలైంది. కవీట్ పేట్ లో సంచరిస్తున్న పెద్ద పులి కొమురంభీమ్ జిల్లాలో పశువులపై దాడి చేసిన పెద్ద పులిగా భావిస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. సరిహద్దు గ్రామాల్లో పెద్ద పులి కోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖ సిబ్బంది గాలిస్తున్నారు.తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు మరోసారి పెద్ద పులి భయం పట్టుకుంది. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ గ్రామంలో పెద్ద పులి ఒక మహిళపై దాడి చేసి హతమార్చింది. పులి దాడిలో తీవ్ర గాయాలపాలైన కవీట్ పేట్ కు చెందిన మహిళ మృత్యువాత పడింది. కొమురంభీమ్ జిల్లాలో వరుసగా మనుషులు, పశువులపై దాడి చేస్తున్న పెద్ద పులిగా అధికారులు భావిస్తున్నారు. రీసెంట్ గా ఇదే పులి మాకోడి రైల్వే స్టేషన్ సమీపం నుంచి మహారాష్ట్ర వైపు నుండి తెలంగాణలోకి పులి ప్రవేశించింది. ఉడికిలి మీదుగా వెంపల్లి చీలపల్లి అటవీ ప్రాంతంలో రెండు రోజుల పాటు ఈ పెద్ద పులి సంచరించింది. పులి సంచారానికి సంబంధించి పాదముద్రలను అధికారులు గుర్తించారు. పెద్ద పులి మళ్లీ చీలపల్లి వెంపల్లి అటవీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర సరిహద్దు దాటి నిన్న మహిళను హతమార్చింది. అదే ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు మహారాష్ట్రకు చెందిన అధికారులు చెబుతున్నారు.పులి మళ్లీ ఎప్పుడన్నా ఇదే ప్రాంతం నుంచి తిరిగి ఉడికిలి మీదుగా కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ వైపు వచ్చే అవకాశాలు ఉన్నాయని అటవీ శాఖకు సంబంధించిన అధికారు లు ఒక అంచనాకు వస్తున్న పరిస్థితి. మొత్తంగా ఇదే పెద్ద పులి గత రెండున్నర నెలలుగా చాలా గ్రామాల ప్రజలను భయాందో ళనకు గురి చేసిన పరిస్థితి ఉంది. వెంటనే అటవీ శాఖ అధికారులు ఈ పులిని పట్టుకోవాలని చాలా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది. కొన్నాళ్లు పశువులపై దాడి చేసిన పులి.. ఇప్పుడు మనుషులపై దాడి చేసి హత మారుస్తోంది. ఇప్పటికే కాగజ్ నగర్ డివిజన్ లో ఓ మహిళ పులి దాడిలో మృత్యువాత పడింది. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తాజాగా మహారాష్ట్ర బోర్డర్ లో మహిళను పులి హత మార్చడం తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది.పులి భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. వ్యవసాయ పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పొలాల్లో పత్తి, కంది ఏరడానికి మనుషులు, కూలీలు లేక రైతులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రాంతానికి సమీపంలో ఉన్న వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# 30 కోట్లతో స్కై వాక్...

హైదరాబాద్: సికింద్రాబాద్ లో స్కైవాక్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా హెచ్ఎండీఏ అనుబంధ హైదరాబాద్ యూనిఫైడ్ మొబిలిటీ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (హుడ్డి) ప్రణాళికలను రూపొందించింది. ప్రయాణికులకు, బాటసారులకు సౌకర్యంగా ఉండేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్తో పాటు బస్టాప్లు, టర్మినల్లు, మెట్రో స్టేషన్లను కలు పుతూ స్కైవాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని వల్ల వివిధ ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు చేయవచ్చు. సిటీబస్సులు, మెట్రోలు, ప్రధాన రైళ్లలో.. ఇలా ఏ సౌకర్యం ద్వారా ప్రయాణించే వారికైనా ఈ స్కై వాక్ ఉపయోగపడనుంది. హుమ్టా ప్రతిపాదించిన ఈ స్కై వాక్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదిస్తో ఎంతో మందికి ఊరట లభిస్తుంది. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ నుంచి సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వరకు మొత్తం 800 మీటర్ల స్కైవాక్ నిర్మా ణం చేయనున్నారు. ఇందుకు రూ.30 కోట్ల వరకు ఖర్చు కానున్నట్లు అంచనా చేస్తున్నారు. ఇది సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్, రేతిఫైల్ బస్ స్టేషన్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, గురుద్వార, సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో లాంటి ఎన్నో ప్రాంతాలను కలుపుతుంది. ఈ స్కై వాక్ సాయంతో సికింద్రాబాద్ స్టేషన్లో ట్రైన్ దిగిన వాళ్లు నేరుగా రేతిఫైల్బస్టేషన్ లేదా మెట్రోస్టేషన్కు వెళ్లిపో వచ్చు. ప్రస్తుతం మెట్రో ఈస్ట్ స్టేషన్ నుంచి రేతిఫైల్ కు చేరుకొనేందుకు హైదరాబాద్ మెట్రోరైల్ ఒక స్కైవేను ఏర్పాటు చేసింది. ఈ మార్గంలోనే రేతిఫైల్ నుంచి మెట్రోకు రాకపోకలు సాగిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరభివృద్ధిలో భాగంగా స్టేషన్ నుంచి రేతి ఫైల్ వరకు ఒక ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇక సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని దక్షి ణమధ్య రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో అందుబాటులో ఉన్న స్కైవాక్ వల్ల ప్రతి రోజు వేలాది మంది ఎలాంటి ఇబ్బంది డా రాకపోకలు సాగిస్తున్నారు. అదే తరహాలో సికింద్రాబాద్లో ఏర్పాటు చేయడం వల్ల లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందని హెచ్ఎండీఏ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు.నగరంలో కొత్తగా స్కైవాక్లు అందుబాటులోకి రానున్నట్టు అధికారులు కొన్ని రోజుల క్రితమే వెల్లడించారు. ముఖ్యంగా పాదాచారుల కోసం పలు కూడళ్లలో స్కైవాక్లు నిర్మించాలని జీహెచ్ఎంసీ నిర్ణయం తీసుకుంది. అల్విన్కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్లలో కొత్తగా స్కైవాక్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం కాగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్టు తెలిపింది.

# సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపెట్టి మచ్చిక చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలుమార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్లో వివరాలు పొందుపరచనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్టికెట్లను వారం, పది రోజులు ముందుగా విడుదల చేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లుకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్లు పంపనున్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్టికెట్లపై హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారుల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

# జీతం రూ. 13 వేలు,,,, 21.59 కోట్లు మోసం

ముంబై: సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ.. భారీ అవినీతి చేసి దొరికిపోతూ ఉంటారు. అయితే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా.. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూనే భారీగా సంపాదించేవారు ఉంటారు. అందుకే చాలా కాంట్రాక్ట్ ఉద్యోగాలను లక్షలు పోసి కొనుగోలు చేసి దక్కించుకునేవారిని మనం చూస్తూనే ఉన్నాం. అయితే అలాంటి ఒక చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగి.. ఏకంగా రూ.21 కోట్ల అవినీతి చేసి దొరికిపోయాడు. అయితే అతడి జీతం కేవలం రూ.13 వేలు కాగా.. అక్రమంగా కోట్లు కూడబెట్టాడు. పైగా సంపాదించిన అవినీతి సొమ్ముతో జల్సాలు చేయడమే కాకుండా.. తన లవర్కు కూడా కోట్లు ఖర్చు పెట్టి భారీగా బహుమతులు ఇచ్చాడు. సంపాదించేది వేలల్లో ఖర్చు పెట్టేది కోట్లల్లో అయ్యేసరికి.. అందరికీ అనుమానం వచ్చింది. అసలు అతడి సంగతేంటా అని ఆరా తీస్తే.. బాగోతం బయటపడింది. మహారాష్ట్రలో జరిగిన ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది.మహారాష్ట్రలో ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి అవినీతి బాగోతం బయటికి రావడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. హర్ష్ కుమార్ క్షీరసాగర్ అనే వ్యక్తి.. డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా.. రూ.13 వేలకు చేరాడు. అయితే అక్కడ ఉన్న లొసుగులను పక్కాగా అర్థం చేసుకున్న హర్ష్ కుమార్ క్షీరసాగర్ తనకు తెలిసిన మరో వ్యక్తితో కలిసి అక్రమ దందా మొదలుపెట్టాడు. ఎవరికీ దొరక్కపోవడంతో.. ప్రభుత్వం నుంచి ఏకంగా రూ. 21.59 కోట్లు మోసం చేశారు. వీరిద్దరూ కలిసి ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఛత్రపతి శంభాజీనగర్లోని డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఈ డబ్బును స్వాహా చేశారు.అయితే ఈ దొంగిలించిన సొమ్ముతో నిందితుల్లో ఒకరు తన ప్రియురాలి కోసం ఛత్రపతి శంభాజీ నగర్ ఎయిర్పోర్టుకు ఎదురుగా ఉండే అత్యంత లగ్జరీ అపార్ట్మెంట్లో 4 ఃఊఐ ఫ్లాట్ను కొనుగోలు చేశారు. అంతేకాకుండా బీఎండబ్ల్యూ కారు, బీఎండబ్ల్యూ బైక్ కొన్నారు. ఇక తన లవర్ కోసం నగరంలోని ఒక నగల వ్యాపారి నుంచి వజ్రాలు పొదిగిన గాజులను కూడా కొని గిఫ్ట్ కింద ఇచ్చేశాడు. ఇక ఈ అవినీతితో ప్రమేయం ఉన్న మరో మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగి యశోదా శెట్టి భర్త బీకే జీవన్ రూ. 35 లక్షల విలువ చేసే ఒక ఎస్యూవీ కారును కూడా కొనుగోలు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ప్రస్తుతం ప్రధాన నిందితుడు హర్ష్ కుమార్ క్షీరసాగర్ తన కారు తీసుకుని పరారీలో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

ప్రభుత్వ నిధుల కోసం ఇండియన్ బ్యాంక్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరుతో ఓపెన్ చేసిన అకౌంట్ నుంచి నిందితులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఆ అకౌంట్ నుంచి డబ్బులు తీయాలంటే డిప్యూటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సంతకం అవసరం కాగా.. అయితే కాంప్లెక్స్లోని కాంట్రాక్టు ఉద్యోగులైన హర్ష్కుమార్ క్షీరసాగర్, యశోదా శెట్టి, ఆమె భర్త బీకే జీవన్లు ఇండియన్ బ్యాంకుకు ఇచ్చే పత్రాలను ఫోర్జరీ చేశారు. ఇక ఆ ఫేక్ డాక్యుమెంట్స్ను ఉపయోగించి ఇంటర్నెట్ బ్యాంకింగ్ను యాక్టివేట్ చేసి.. ఆ అకౌంట్ నుంచి తమ అకౌంట్లలోకి కోట్లాది రూపాయల నిధులను ట్రాన్స్ఫర్ చేసినట్లు వెల్లడైంది. డిపార్ట్మెంటల్ డిప్యూటీ డైరెక్టర్ 6 నెలల తర్వాత ఈ కుంభకోణాన్ని గుర్తించడం గమనార్హం. దీనికితోడు వీరిద్దరూ కాంట్రాక్ట్ ఉద్యోగులు అయినా.. వారి జీవన విధానం, కార్లు, బైక్లు, ఫ్లాట్ల విషయం తెలిసి.. వారిపైనా మొదట అనుమానం రాగా.. విచారణలో వాళ్లే నిందితులు అని తేలింది.

# కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి మౌనం వెనుక....?

నల్గొండ: తెలంగాణ కాంగ్రెస్లో కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే ఓ బ్రాండ్. స్వపక్షంలో విపక్షంలా సొంత పార్టీ పైనే పోరాటాలు.. అనుకున్నది సాధించే మొండిపట్టు బ్రదర్స్ సొంతం. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన రాజగోపాల్రెడ్డి.. సార్వత్రిక ఎన్నికల సమయంలో మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఆ టైమ్లో క్యాబినెట్లో చోటు ఇస్తామని అధిష్టానం నుంచి హామీ వచ్చిందని కోమటిరెడ్డి అనుచరులు ఎప్పటి నుంచో చెబుతున్న మాట. ఇక అప్పటి నుంచి పార్టీలో రాజగోపాల్ రెడ్డి ఎంతో చురుగ్గా పని చేశారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ చేతికి తెలంగాణ అధికార పగ్గాలు వచ్చేశాయి. కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మంత్రిగా కొలువు దీరారు. ఇటు రాజగోపాల్ రెడ్డికి కూడా బెర్త్ కన్ఫామ్ అవుతుందంటూ రాజగోపాల్ రెడ్డి అనుచరులు, అభిమానులు భావించారు. కానీ రాజగోపాల్ రెడ్డికి క్యాబినెట్లో బెర్త్ దక్కలేదు. దీంతో ఆయన స్పీడ్ తగ్గించారని కాంగ్రెస్ పార్టీలో ఇన్నర్ టాక్ మొదలైంది. కొంతకాలంగా ఆయన మౌనంగా ఉండడంతో ఇదే నిజమనే భావనను క్యాడర్ బలంగా నమ్ముతుంది. పార్టీ కార్యక్రమాలకు సైతం రాజగోపాల్ దూరంగా ఉంటున్నారనే టాక్ లోకల్గా బిగ్ సౌండ్ చేస్తోంది.ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా.. రాజగోపాల్ రెడ్డి దూరంగానే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన యాత్ర చేపట్టారు. ఆ యాత్రలో కూడా రాజగోపాల్ రెడ్డి కనిపించలేదు. రేవంత్ వచ్చిన టైమ్లో రాజగోపాల్ రెడ్డి విదేశాల్లో ఉన్నారని.. అందుకే రాలేదని ఆయన అనుచరులు సమాధానమిచ్చారు.మొన్న జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలకు కూడా రాజగోపాల్ రెడ్డి రాం రాం చెప్పేశారు. ఆ బహిరంగసభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా.. అటు వైపు రాజగోపాల్ రెడ్డి కన్నెత్తి కూడా చూడలేదట. తమ స్వగ్రామం నార్కట్పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో రాజగోపాల్ రెడ్డి కాసేపు కనిపించారు తప్ప.. మళ్లీ సీఎం పర్యటనలో ఎక్కడా దర్శనమివ్వలేదని లోకల్ టాక్.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంపై రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రి పదవిపై రాజగోపాల్కి హామీ ఇచ్చారనే గాసిప్ లోకల్ పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తోంది.భువనగిరి లోక్సభ నియోజకవర్గ బాధ్యతను రాజగోపాల్ రెడ్డికి అప్పగించి.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని జోరుగా ప్రచారం జరిగింది. తీరా తీసుకున్న టాస్క్ని రాజగోపాల్ సక్సెస్ చేసినా కూడా సీఎం హామీ కార్యరూపం దాల్చకపోవడంతో ఆయన అలిగారని తెలుస్తోంది.నిజానికి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కే అర్హతలు ఉన్నా.. ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నా ఎందుకు కార్యరూపం దాల్చడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి వల్లే రాజగోపాల్ రెడ్డి క్యాబినెట్ బెర్త్ లేటవుతోందని లోకల్ టాక్. ఆ మంత్రి వల్లే మంత్రివర్గ విస్తరణ కూడా లేట్ అవుతుందని పార్టీ ఇన్సైడ్ వాయిస్. అయితే మంత్రిపదవి వచ్చేవరకు పార్టీకి దూరంగా ఉండాలని రాజగోపాల్ రెడ్డి డిసైడ్ అయ్యారట. హామీ నిలబెట్టుకోకుంటే పార్టీపై పోరాటానికి కూడా వెనుకాడేది లేదని రాజగోపాల్ తన అనుచరులతో చెప్పినట్లు సమాచారం.ఇదిలా ఉంటే రాజగోపాల్రెడ్డి మంత్రి పీఠానికి కొన్ని సమీకరణాలు కూడా అడ్డొస్తున్నాయి. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే.. సామాజికవర్గం కోటా మించిపోతుందట. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అదే జిల్లా నుంచి మంత్రిగా ఉన్నారు. దీంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కష్టమేనని గాంధీభవన్ వర్గాల కథనం.అయితే, మంత్రి పదవి విషయంలో రాజగోపాల్ రెడ్డి బెట్టు దిగడం లేదు. ఇటు అధిష్టానం కూడా మంత్రివర్గ విస్తరణపై ఎటూ తేల్చడం లేదు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగి.. అందులో రాజగోపాల్ రెడ్డికి చోటు దక్కకపోతే ఎలాంటి ఉత్పాతాలు ఎదురౌతాయోనని ఉత్కంఠ రేగుతోంది.

# రెడీ అవుతున్న హైడ్రా యాప్

హైదరాబాద్: చెరువులు, కుంటలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై గత కొన్ని నెలలుగా హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు ఏర్పాటైన హైడ్రా.. భవిష్యత్తు తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న సంకల్పంతో ఏర్పాటైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ప్రణాళికతో నిర్మాన అనుమతితో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు 27 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టి సంచలనం సృష్టించిన రంగనాథ్.. పలు జిల్లాల్లోనూ హైడ్రా ఏర్పాటు చేయాలనే అభ్యర్థనపై ఆయన స్పష్టమైన వివరణిచ్చారు.హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయని, ఆ నిర్మాణాలను కూల్చబోమని రంగనాథ్ స్పష్టం చేశారు. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎఫ్టీఎల్లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చమని తెలిపారు. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోమన్న ఆయన అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలు ఉంటాయని అన్నారు. గుండ్లపోచంపల్లి చెరువులోకి ఓ ప్రైవేటు సంస్థ కలుషిత జలాలను విడుదల చేస్తుందంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్.. నెల రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని చెప్పారు. ఇప్పటికైతే కాలుష్య నియంత్రణ మండలికి కంప్లైంట్ చేయండని సూచించారు.ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై క్లారిటీ రాగానే హైడ్రా మొబైల్ యాప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మీరెక్కడున్నా సరే మీ ప్రాంతం చెరువులో ఉందా, లేదా అన్న విషయాన్ని సులువుగా తెలుసుకోవచ్చారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్జోన్లు తెలుసుకునే అవకాశం ఇస్తామని చెప్పారు.సఫిల్ గూడ, ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజ్ గిరి ప్రాంతాల్లోని చెరువుల ఆక్రమణలపై వచ్చిన ప్రశ్నకు కమిషనర్.. బఫర్ జోన్ లో అయినా, ఎఫ్టీఎల్ లో అయినా జూలై 2024 కు ముందు కట్టిన ఇళ్లను కూల్చేస్తామన్నారు. కొత్తగా ఆక్రమణలు జరగకుండా హైడ్రా కాపాడుతుందన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమిస్తే అది ఎవరైనా సరై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చెరువులు ధ్వంసం కాకుండా చూసుకోవడమనే తమ లక్ష్యమని, కర్తవ్యమని చెప్పారు. అలా అని కూల్చవేతలనూ ఆపమని స్పష్టం చేశారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పని కాదని 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నట్లు వివరించారు.పలు జిల్లాల్లో హైడ్రాను ఏర్పాటు చేయాలనే దానిపై కొందరు ప్రశ్నించగా.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీస్తున్నారని కమిషనర్ చెప్పారు. ప్రస్తుతం రాజధానిలోని ఓఆర్ఆర్ పరిధిలోనే హైడ్రా పని చేస్తుందని స్పష్టం చేశారు.ఆక్రమణలపై హైడ్రాకు ఇప్పటికే 6 వేలకు పైగా ఫిర్యాదులందాయని రంగనాథ్ చెప్పారు. 2025 నుంచి ప్రతి సోమవారం ట్యాంక్బండ్ బుద్ధభవన్లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1.30గంట నుంచి 3.30గంటల మధ్య తాను ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. తాను అందుబాటులో లేకపోతే 7207923085 నెంబర్కు వివరాలు పంపొచ్చునని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేసారు.

# ఆసరా పెంపు ఎప్పుడూ...!

హైదరాబాద్: ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు.ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖాజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మొములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు.. ఇది రేవంత్ సర్కారు ముందున్న ప్రధాన సవాళ్లు. రానున్న రోజుల్లో వీటిని ఏవిధంగా సమతూకం పాటిస్తూ ముందుకు తీసుకెళతారన్నది సర్వత్రా ఆసక్తికర అంశం

# కొడంగల్ లో పలు అభివృద్ధి కార్యాక్రమాలు

రంగారెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.. 40 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి...వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే ...రాష్ట్ర పోలీసు హౌసింగ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ఎడు సత్యనారాయణ అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొడంగల్ లో 23 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించే మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల అదనపు భవన పనులకు భూమి పూజ అదేవిధంగా 8 కోట్ల 80 లక్షల వ్యయంతో దుద్యాల మండల సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపన, హకీం పేటలో 78 లక్షల వ్యయంతో సమీకృత పాఠశాల, జూనియర్ కాలేజ్, ఐటీఐ కు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణానికి, 7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ఉన్నత పాఠశాల, కళాశాల భవనానికి శంకుస్థాపనతో పాటు హస్నాబాద్ జిల్లా పరిషత్ నూతన భవనానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తాత్కాలిక భవనంలో దుద్యాల పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంతో పాటు హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు.

# విరాట్ కోహ్లీకి క్షమాపణ చెప్పిన్ ఆసీస్ మాజీ ఆటగాడు..

విరాట్ కోహ్లీని 'అహంకారి' అని వ్యాఖ్యానించినందుకు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఒకీఫ్ క్షమాపణలు చెప్పాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో బాక్సింగ్ డే టెస్ట్ మొదటి రోజున ఆస్ట్రేలియా తరఫున మొదటి మ్యాచ్ ఆడుతున్న సామ్ కాన్ స్టాస్ ను కోహ్లీ ఢీకొట్టడంపై అభ్యంతరం తెలిపిన ఒకీఫ్ అనుచితమైన పదాలను ఉపయోగించాడు. ఆస్ట్రేలియా మాజీ లెగ్ స్పిన్నర్, "కోహ్లీ తన కెరీర్ మొత్తాన్ని అహంకారంతో నిర్మించుకున్నాడు" అని విమర్శించాడు. 75 ఏళ్ల అతను తన తప్పును గ్రహించి టెస్ట్ మ్యాచ్ 2వ రోజు క్షమాపణలు చెప్పాడు. "విరాట్ కోహ్లీ ప్రవర్తనను అహంకారం అని పిలిచినందుకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. నేను అలా అనకూడదు. అతను తనలాగే మరొక ఆటగాడు అహంకారం చూపడం చూసినప్పుడు అతను ఒకింత చిరాకు పడ్డాడు" అని ఒకీఫ్ పేర్కొన్నాడు. ఒకీఫ్ 1971 నుంచి 1977 మధ్య ఆస్ట్రేలియా తరఫున 24 టెస్టులు, రెండు వన్డేలు ఆడాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో విరాట్ కోహ్లీ ఆసీస్ ఆటగాడు సామ్ కాన్ స్టాస్ ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రవర్తనా నియమావళి లెవల్ 1ను ఉల్లంఘించినందుకు కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు.

అతను ICC ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు గుర్తించారు. విరాట్ కోహ్లీ ప్రవర్తనపై ఆసీస్ మాజీ ఆటగాళ్లు మండిపడ్డారు. ఈ వివాదం పై కాన్ స్టాస్ స్పందించాడు.



తాము ఇద్దరం కాస్త భావోద్వేగానికి గురయ్యామని చెప్పాడు. విరాట్ వస్తున్నట్లు తాను గమనించలేదని పేర్కొన్నాడు. గ్లవ్స్‌ను సరిచేసుకునే పనిలో ఉండగా ఇది జరిగిందని తెలిపాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో ఇండియా పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 82 పరుగులు చేశాడు. అతను రన్ ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ 36 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 24, రోహిత్ శర్మ 3 పరుగులే చేశాడు. ప్రస్తుతం క్రీజ్ లో రిషబ్ పంత్, రవింద్ర జడేజా ఉన్నారు. భారత్ 310 పరుగుల వెనుకంజలో ఉంది.

# కోహ్లీ, జైశ్వాల్ ఏకాగ్రత దెబ్బతీసేందుకు శామ్ కోన్ స్టాస్ ఏం చేశాడో తెలుసా?

భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్ బోర్న్ లో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం, బాహాబాహీ సాగుతున్నాయి. అదే సమయంలో ప్రత్యర్థి ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసేందుకు ఏ చిన్న అవకాశం వచ్చినా కంగారూలు వదిలిపెట్టడం లేదు. ఇలాంటిదే ఓ ఘటన ఇవాళ మెల్ బోర్న్ టెస్టు రెండో రోజు చోటు చేసుకుంది. ఇవాళ ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిశాక భారత్ బ్యాటింగ్ ప్రారంభించి ఆరంభంలో వికెట్లు కోల్పోయింది. అయితే కోహ్లీ-జైశ్వాల్ ఆదుకున్నారు.

విరాట్ కోహ్లీ-యశస్వీ జైశ్వాల్ ఇద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో జైశ్వాల్ కాస్త దూకుడుగా ఆడినా విరాట్ ఆచితూచి షాట్లు కొట్టాడు. ఈ క్రమంలోనే వీరి భాగస్వామ్యాన్ని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ పదే పదే బౌలర్లను కూడా మార్చాడు.అయినా ఫలితం లేని సమయంలో ఆసీస్ యువ ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ రంగంలోకి దిగాడు. అయితే బౌలింగ్ చేయకుండా ఫీల్డింగ్ చేస్తున్న కోన్ స్టాస్ భారత ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసే పని చేశాడు.

విరాట్ కోహ్లీ-యశస్వీ జైస్వాల్ జోడీ ఏకాగ్రత దెబ్బతీయకపోతే వికెట్ పడదని భావించిన శామ్ కోన్ స్టాస్ .. ప్రేక్షకుల గ్యాలరీకి దగ్గరగా



ఫీల్డింగ్ చేస్తూ వారిని రెచ్చగొట్టాడు. నినాదాలు చేస్తూ చప్పట్లు చరిచేలా వారిని ప్రోత్సహించాడు. దీంతో ప్రేక్షకులు కూడా కోన్ స్టాస్ సూచించిన విధంగా చేతులు విసురుతూ, చప్పట్లో చరుస్తూ నినాదాలు చేశారు. కాసేపు ఇదే పరిస్థితి కొనసాగింది.

ఆ తర్వాత జైశ్వాల్ అనూహ్యంగా రనౌట్ కాగా.. అనంతరం కోహ్లీ కూడా బోలాండ్ కు చిక్కాడు. ఇదంతా చూస్తున్న వారికి మాత్రం ఆసీస్ మైండ్ గేమ్ ను జట్టులోకి కొత్తగా వచ్చిన కోన్ స్టాస్ త్వరగానే వంట బట్టించుకున్నాడుగా అనిపించింది.

# మైదానంలోకి కండోమ్ బెలూన్.. మెల్‌బోర్న్‌లో కలకలం!

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ రెండో రోజు ఆటలో కండోమ్ బెలూన్ కలకలం సృష్టించింది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు పోటెత్తిన విషయం తెలిసిందే. రెండో రోజు ఆటలో దాదాపు 87 వేల మంది అభిమానులు ఈ మ్యాచ్‌కు హాజరయ్యారు. అయితే అభిమానుల్లోని కొందరు ఆకతాయిలు.. కండోమ్ బెలూన్‌ను మ్యాచ్ జరుగుతుండగా గాల్లోకి వదిలేసారు.

అయితే అది మైదానంలోకి వెళ్లకుండా ప్రేక్షకుల స్టాండ్స్ వైపే గాల్లో చక్కర్లు కొట్టింది. మైదానంలోకి వెళ్తే ఆటకు అంతరాయం కలిగేది. కానీ అది గ్యాలరీ వైపు ఉండటంతో ఆటకు ఎలాంటి అంతరాయం కలగలేదు. ప్రస్తుతం ఈ కండోమ్ బెలూన్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు ఫన్నీ కామెంట్ చేస్తున్నారు.

'భారత అభిమానులంతా ఈ కండోమ్ బెలూన్ ఎప్పుడు పగులుతుందా? అని ఆతృతతో చూస్తున్నారు'అనే క్యాప్షన్‌తో ఓ నెటిజన్ ఈ వీడియోను ఎక్స్‌వేదికగా పంచుకున్నాడు. ప్రముఖ కండోమ్ కంపెనీ డ్యూరెక్స్‌కు ట్యాగ్ చేశాడు. ఏం తీటగాళ్లు ఉన్నార్రురా.. అని కొందరంటే.. డాట్స్ ఉన్నాయా? అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. మరికొందరు భారత బ్యాటర్ల కంటే కండోమ్ బెలూన్ పర్ఫామెన్స్ బాగుందని సెటైర్లు పేల్చారు. భారత ఓపెనర్ల కంటే ఎక్కువ సేపు గాల్లో ఉందని కామెంట్ చేశారు. ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 46 ఓవర్లలో 5 వికెట్లకు 164 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకం చేజార్చుకోగా.. విరాట్



కోహ్లీ(86 బంతుల్లో 4 ఫోర్లతో 36) మరోసారి నిరాశపరిచాడు. క్రీజులో రిషభ్ పంత్(6 బ్యాటింగ్)తో పాటు రవీంద్ర జడేజా(4) ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్ బోలాండ్, ప్యాట్ కమిన్స్ రెండేసి వికెట్లు తీసారు. అంతకుముందు 311/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. స్టీవ్ స్మిత్(197 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 140) భారీ శతకంతో చెలరేగగా..సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72)హాఫ్ సెంచరీలతో రాణించారు.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్‌కు రెండు వికెట్లు దక్కగా.. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీసాడు.

# సమయం లేదు రోహిత్ శర్మ.. ఆడటమా లేక రిటైర్మెంట్ ప్రకటించడమా..!

టెస్టుల్లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఫ్లాప్ షో కొనసాగుతోంది. తాజాగా మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్ లో కూడా రోహిత్ విఫలమయ్యాడు.

5 బంతుల్లో 3 పరుగులు చేసి కమ్మిన్స్ బౌలింగ్ పెవిలియన్ చేరాడు. అనవసర షాట్ కు యత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. దీంతో రోహిత్ ఆటపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం ఆట అంటూ నిలదీస్తున్నారు. రోహిత గత కొంత కాలంగా టెస్టుల్లో పేలవంగా ఆడుతున్నాడు. అయినప్పటికీ కెప్టెన్ కాబట్టి జట్టులో కొనసాగుతున్నాడు. ఇంకా ఎన్ని రోజులు అతన్ని కొనసాగిస్తారు.. తప్పించడని డిమాండ్లు పెరుగుతోన్నాయి. బోర్డు గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ రెండో టెస్ట్ నుంచి అందుబాటులోకి వచ్చాడు. రోహిత్ రెండు టెస్ట్ ల్లో అంతగా ఆకట్టుకోలేదు. మూడో టెస్ట్ లో కూడా అదే నిర్లక్ష్యం ప్రదర్శించాడు. అతను ఈ సిరీస్ లో 4 ఇన్నింగ్స్ ల్లో 3, 6, 10, 3 పరుగులే చేశాడు. గత సిరీస్ ల్లో కూడా అంతగా ఆడలేదు. రోహిత్ శర్మ చివరి 14 ఇన్నింగ్స్‌లలో- 6, 5, 23, 8, 2, 52, 0, 8, 18, 11, 3, 6, 10, 3 పరుగులు చేశాడు.

14 ఇన్నింగ్స్ ల్లో 11.07 సగటుతో కేవలం 155 పరుగులే చేశాడు. 37 ఏళ్ల వయసున్న రోహిత్ ఆడడం, పరుగెత్తడంలో ఇబ్బంది పడుతున్నాడని మాజీలు విమర్శిస్తున్నారు. రోహిత్ రిటైర్మెంట్ తీసుకునే సమయం వచ్చిందని కామెంట్లు చేస్తున్నారు. ఐదో టెస్ట్ తర్వాత రోహిత్ అంతర్జాతీయ క్రికెట్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని



ప్రచారం జరుగుతోంది. సిడ్నీలో జనవరి 3 నుంచి ఆసీస్‌తో ఐదో టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తాడని జోరుగా ప్రచారం కొనసాగుతోంది.

రోహిత్ కెప్టెన్సీలో పేలవంగా ఉన్నాడని.. బుమ్రా నాయకత్వంలో భారత జట్టు పూర్తిగా భిన్నంగా కనిపించిందని మాజీ క్రికెటర్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, మైకేల్ వాన్ అన్నారు. మెల్ బోర్న్ టెస్ట్ లో రెండో రోజు ముగిసే సమయానికి భారత్ 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. యశ్వస్వి జైస్వాల్ 82 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ 36, కేఎల్ రాహుల్ 24 పరుగులు చేశారు. ప్రస్తుతం రిషబ్ పంత్, జడేజా క్రీజ్ లో ఉన్నారు. ఇండియా 310 పరుగుల వెనకంజలో ఉంది. ఆసీస్ బౌలర్లలో కమ్మిన్స్, బోలాండ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

# రఫ్ఫాడించిన దీప్తి శర్మ.. క్లీన్ స్వీప్ చేసిన భారత్!

సొంతగడ్డపై భారత మహిళల క్రికెట్ టీమ్ జోరు కొనసాగుతోంది. వెస్టిండీస్‌తో ఇప్పటికే టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత్.. తాజాగా మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీప్తి శర్మ(48 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్, 6/31) ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 28.2 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. ఆ జట్టులో చిన్నెల్లె హెన్రీ(72 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. కాంప్‌బెల్(62 బంతుల్లో 7 ఫోర్లతో 46) పర్వాలేదనిపించింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్(4/29), దీప్తి శర్మ(6/31) విండీస్ పతనాన్ని శాసించారు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 28.2 ఓవర్లలో 5 వికెట్లకు 167 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టాప్-3 బ్యాటర్లు స్మృతి మంధాన(4), ప్రతికా రవల్(18), హర్లీన్ డియోల్(1) విఫలమైనా.. హర్మన్‌ప్రీత్ కౌర్(22 బంతుల్లో 7 ఫోర్లతో 32), జెమీమా రోడ్రిగ్స్(45 బంతుల్లో ఫోర్‌తో 29), రిచా ఘోష్(11 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 23 నాటౌట్), దీప్తి శర్మ రాణించారు. వెస్టిండీస్ బౌలర్లలో డియాంద్రా డాటిన్, అలెన్, హీలీ మాథ్యూస్, కరిష్మా రామ్‌హరక్ తలో వికెట్



తీసారు. రిచా ఘోష్ వరుస సిక్సర్లతో విజయ లాంఛనాన్ని పూర్తి చేయడం గమనార్హం.

తొలి వన్డేలో 60 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండో వన్డేలో 211 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతకుముందు జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. తొలి టీ20లో 49 పరుగులతో గెలిచిన టీమిండియా.. రెండో టీ20లో 9 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. మూడో టీ20లో 60 పరుగుల తేడాతో విజయం సాధించింది.


# ఇర్ఫాన్ పఠాన్ X సంజయ్ మంజ్రేకర్ డిష్యూం డిష్యూం!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కోసం మాజీ క్రికెటర్లు ఇర్ఫాన్ పఠాన్, సంజయ్ మంజ్రేకర్ గొడవపడ్డారు. కెమెరాల ముందే వాగ్వాదానికి దిగారు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌కు ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

రెండో రోజు ఆట అనంతరం యశస్వి జైస్వాల్ రనౌట్ గురించి మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. విరాట్ కోహ్లీని తప్పుబడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీ రన్ తీయాల్సిందని, స్కూల్ ఎర్రర్ అంటూ విమర్శలు గుప్పించాడు. ఈ వ్యాఖ్యలను ఇర్ఫాన్ పఠాన్ తప్పుబట్టాడు. వెంటనే ఇర్ఫాన్ పఠాన్.. ఈ రనౌట్ విషయంలో కోహ్లీది ఎలాంటి తప్పిదం లేదని సంజయ్ మంజ్రేకర్‌కు కౌంటరిచ్చాడు. దాంతో ఇద్దరి మధ్య వాదన హీటెక్కింది.

అసలేం జరిగిందంటే..?

విరాట్ కోహ్లీతో కలిసి అద్భుతంగా బ్యాటింగ్ చేసిన యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 82) రెండో వికెట్‌కు 102 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని అందించాడు. ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా పరుగులు చేసింది. అయితే సెంచరీ దిశగా సాగిన యశస్వి జైస్వాల్.. అనసవర పరుగు కోసం ప్రయత్నించి రనౌటయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ వేసిన 41వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని బౌండరీ తరలించిన యశస్వి జైస్వాల్.. మరుసటి బంతిని మిడాన్ దిశగా ఆడి క్విక్ సింగిల్‌కు ప్రయత్నం చేశాడు. కానీ ఆ బంతి నేరుగా కమిన్స్ చేతులోకి వెళ్లడం గమనించిన కోహ్లీ.. సింగిల్ తీయకుండా యూటర్న్ తీసుకున్నాడు.



అప్పటికే నాన్‌స్ట్రైకర్ వైపు వచ్చిన యశస్వి జైస్వాల్ నిస్సాహాయుడిగా నిలబడిపోయాడు. బంతిని అందుకున్న కమిన్స్ బ్యాటింగ్ ఎండ్ వికెట్లవైపు కొట్టగా తాకలేదు. వెంటనే బంతిని అందుకున్న అలెక్స్ క్యారీ స్టంప్స్‌ను కిందపడేసాడు. దాంతో యశస్వి జైస్వాల్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఆ కాసేపటి కోహ్లీ కూడా ఔటవ్వగా.. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా వెనుదిరిగాడు.

కోహ్లీదే తప్పు..

రెండో రోజు ఆట అనంతరం ఈ రనౌట్‌పై మాట్లాడుతూ సంజయ్ మంజ్రేకర్.. చిన్నపిల్లాడిలా కోహ్లీ తప్పిదం చేశాడని విమర్శలు గుప్పించాడు. 'మనం కోహ్లీ వైపు నుంచి ఎక్కువగా ఆలోచిస్తున్నాం. ఇది స్కూల్ బాయ్ ఎర్రర్. అక్కడ పరుగు లేదని భావించి కోహ్లీ వెనక్కి తిరిగాడు. కానీ రన్ తీయాలా? వద్దా? అనేది నాన్‌స్ట్రైకర్ నిర్ణయం కాదు. ఒకవేళ యశస్వి జైస్వాల్‌దే తప్పిదం అయితే ప్యాట్ కమిన్స్ నాన్ స్ట్రైకర్ వైపు బంతిని విసిరేసి రనౌట్ చేసేవాడు. కానీ కోహ్లీ పరుగు తీయకపోవడంతో యశస్వి జైస్వాల్‌కు అవకాశం లేకుండా పోయింది.'అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.

# కోహ్లీ, రోహిత్ విఫలం.. కష్టాల్లో భారత్!

ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా బ్యాటర్ల తడబాటు కొనసాగుతోంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లోనూ భారత బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై కూడా పరుగులు చేయలేకపోయారు. ప్రత్యర్థి బ్యాటర్లు భారీ స్కోర్ చేసిన వికెట్‌పై పేలవ బ్యాటింగ్‌తో పెవిలియన్‌కు క్యూ కట్టారు. దాంతో ఈ మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టుబిగించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 46 ఓవర్లలో 5 వికెట్లకు 164 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకం చేజార్చుకోగా.. విరాట్ కోహ్లీ(86 బంతుల్లో 4 ఫోర్లతో 36) మరోసారి నిరాశపరిచాడు. క్రీజులో రిషభ్ పంత్(6 బ్యాటింగ్)తో పాటు రవీంద్ర జడేజా(4) ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్ బోలాండ్, ప్యాట్ కమిన్స్ రెండేసి వికెట్లు తీసారు.

ఆసీస్ భారీ స్కోర్..

అంతకుముందు 311/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. స్టీవ్ స్మిత్(197 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 140) భారీ శతకంతో చెలరేగగా..సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72)హాఫ్ సెంచరీలతో



రాణించారు.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్‌కు రెండు వికెట్లు దక్కగా.. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీసాడు.

నిరాశపర్చిన రోహిత్..

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మళ్లీ ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ(3) చెత్త షాట్‌తో పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(24)తో యశస్వి జైస్వాల్ ఆచితూచి ఆడాడు. మరోవైపు రాహుల్ కూడా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. క్రీజులో సెట్ అవుతున్న ఈ జోడీని ప్యాట్ కమిన్స్ విడదీసాడు.

# కొంపముంచిన యశస్వి జైస్వాల్ అత్యుత్సాహం!

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 82) ఘోర తప్పిదం చేశాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో సెంచరీ దిశగా సాగిన యశస్వి జైస్వాల్.. చేజేతులా తన వికెట్‌ను పారేసుకున్నాడు. లేని పరుగు కోసం ప్రయత్నించి రనౌటయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ వేసిన 41వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని బౌండరీ తరలించిన యశస్వి జైస్వాల్.. మరుసటి బంతిని మిడాన్ దిశగా ఆడి క్విక్ సింగిల్‌కు ప్రయత్నం చేశాడు. కానీ ఆ బంతి నేరుగా కమిన్స్ చేతులోకి వెళ్లడంతో కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించలేదు. బంతిని అందుకున్న కమిన్స్ వికెట్లను కొట్టగా.. మిస్సైంది. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బంతిని అందకొని స్టంప్స్‌ను పడేసాడు. మరోవైపు జైస్వాల్ మాత్రం క్రీజు మధ్యలోనే ఆగిపోయాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. రోహిత్ శర్మ(3), కేఎల్ రాహుల్(24) త్వరగా ఔటైనా.. విరాట్ కోహ్లీతో కలిసి యశస్వి జైస్వాల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తనకే సాధ్యమైన షాట్లతో బౌండరీలు రాబట్టాడు. 81 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న యశస్వి జైస్వాల్.. అనంతరం అదే జోరు కనబర్చాడు. బౌండరీలతో వేగంగా పరుగులు రాబట్టాడు. మరోవైపు కోహ్లీ సైతం ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ జోలికి పోకుండా ఏకాగ్రతతో బ్యాటింగ్ చేశాడు.

ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్ తీవ్ర ప్రయత్నాలు చేశాడు. కానీ యశస్వి జైస్వాల్ అనవసర పరుగు కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**